# ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 కార్యక్రమంలో బెస్ట్‌ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ పురస్కారాలు-2024కు సంబంధించి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ చేతుల మీదుగా ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా అవార్డును అందుకున్నారు.




18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## చిత్తూరు | తిరుపతి

ఆదివారం | 26 జనవరి 2025 | పేజీలు 11

పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు ఓటమి ఎరుగని ప్రజా నాయకుడు

# రాజకీయ చాణిక్యుడు
## డా. నెలవల సుబ్రమణ్యం



- దిన దిన ప్రజాదరణ పొందుతున్న రాజకీయ నేత
- విద్యార్థి దశ నుండి సర్పంచ్ గాఎమ్మెల్యేగా, ఎంపీ గా గెలిచిన నాయకుడు
- సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో పదవులు
- పార్టీ పట్ల అంకిత భావం కలిగిన ప్రజానాయకుడు
- వివాద రహితుడు..!రాజకీయ అజాత శత్రువు
- ముక్కు సూటి మనిషి
- రాజకీయాల్లో సుధీర్గ అనుభవం
- మాట తప్పని ప్రజా నాయకుడు.. రాజకీయ చాణక్యుడు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గం పేరెత్తితే గుర్తుకొచ్చే రాజకీయ నాయకుడు, రాజకీయ చాణక్యుడు, నిస్వార్థపరుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజకీయ దురంధరుడు, అజాతశత్రువు, మాజీఎంపీ సూళ్లూరుపేట నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం.ఆయనంటే కొందరికి ప్రాణం.. మరికొందరికి ఆశ..శ్వాస. ప్రజల కోసం కష్ట పడటం, పదవుల కోసం కాకుండా నమ్మిన సిద్ధాంతం కోసం, ఇచ్చిన మాటను నిలుపుకోవడం కోసం ఆయన పడిన

మిగతా 2లో

# అపరిశుభ్రతకు ఆనవాలు
# తొండమాన్‌పురం

- నాటి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి బాబాయ్ పొలం కాపాడేందుకు డ్రైనేజీ నిర్మాణం
- గ్రామానికి పనికిరానిచోట వైసీపీ కార్యకర్తల కోసం కాలువ పనులు
- గ్రామం నిండా చెత్తాచెదారం
- రహదారులపైనే మురుగునీరు
- కూటమి ప్రభుత్వంలో అయినా తొండమాన్ పురం దుస్థితి మారేనా..!





**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వం జరిగిన ఆకృత్యాల నుంచి నేటికీ శ్రీకాళహస్తి మండల పరిధిలోని తొండమాన్‌పురం బయటపడటం లేదు. తొండమాన్‌పురం గ్రామానికి ఎంతో చరిత్ర ఉంది. గ్రామంలోని సుప్రసిద్ధ శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే ప్రధానరహదారి అపరిశుభ్రతకు ఆనవాలుగా మారింది. వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కేవలం తన సొంత బాబాయ్ పొలాన్ని కాపాడేందుకు.. తన కార్యకర్తల జేబులు నింపేందుకు గ్రామానికి అవసరంలేనిచోట డ్రైనేజీ నిర్మిం చారు. దీనివల్ల గ్రామానికి ఎటువంటి ఉపయోగం లేదు. అవసర మైనచోట డ్రైనేజీలు నిర్మించని కారణంగా తొండమాన్‌పురం దుర్వాసనతో నిండిపోయింది. ఎక్కడ చూసినా

మిగతా 2లో

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలకు ఏర్పాట్లు

- పోలీస్ పెరేడ్ మైదానంలో కవాతు రిహార్సల్స్‌ను తిలకించిన జిల్లా ఎస్పీ
- అత్యద్భుత రీతిలో గణతంత్ర దినోత్సవం కవాతు
- జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన రాజు




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని, పోలీస్ కవాతు అద్భుత రీతిలో ఉండాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన రాజు శనివారం జరిగిన రిహార్సల్‌లో పాల్గొని కవాతు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన రాజు జాతీయ పతాకము ఎగుర వేసి జెండా వందనం సమర్పించారు. అనంతరం పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించిన ఆర్ఐ రాజశేఖర్ రెడ్డి అతిథికి గౌరవ వందనం సమర్పించి, కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, జిల్లా ఎస్పీ పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో అధిష్టించి, కవాతులో ఉన్న బలగాలను పరిశీలించారు. అనంతరం డాగ్స్ స్క్వాడ్ విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాల రిహార్సల్స్ నిర్వ హణ కూడా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలు, ప్రముఖులు, పాఠశాల విద్యార్థులు, ప్రజలు హాజరవుతు న్న నేపథ్యంలో పటిష్ట భద్రతాపరమైన చర్యలు తీసు కోవాలని, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, కవాతు అనంతరం నిర్వ హించే శకటాల ప్రదర్శనలు ఒక క్రమ పద్ధతిలో జరిగే విధంగా ఇతర ప్రభుత్వ శాఖల

మిగతా 2లో

## రైతు ఉత్పత్తి దారుల సంఘం నిధులు గోల్ మాల్..!

వివరాలు 5లో

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య



8 లో

# ఎస్పీకి ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారం

**చిత్తూరు క్రైం, మేజర్‌న్యూస్:** 2024వ సంలో సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించినందుకుగాను ఉత్తమఎన్నికల నిర్వహణ పురస్కారంకు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు ఎంపికయ్యా రు. ఇందులో భాగంగా శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భముగా విజయవాడలో ఉత్తమ ఎన్నికల నిర్వహణ అధికారిగా జిల్లా ఎస్పీ మణికంఠచందోలు పురస్కారం అందుకున్నారు. 2024వ సం.లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సందర్భంగా చిత్తూరు జిల్లాలో ఎన్నికలను ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, పారదర్శకతతో ఎన్నికలను నిర్వహించి, శాంతిభద్రతలకు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వ హించినందుకు గాను ఎస్పీ ఉత్తమ ఎన్నికల నిర్వ హణ పురస్కారం అందుకు న్నారు.



## ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**వాకాడు, మేజర్‌న్యూస్:** ఓటు హక్కును కలిగిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా, నిజాయితీగా వినియోగించుకోవాలని వాకాడు డిప్యూటీ తహసీల్దార్ సందీప్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం వాకాడు మండల పరిషత్ కార్యాలయం నుండి అశోక్ పిల్లర్ స్తూపం వరకు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేపట్టారు. అశోక పిల్లర్ సెంటర్ కూడలి లో మానవహారం చేపట్టి ఓటర్ల కార్యక్రమం పై ఓటర్ల అవగాహన ఓటు హక్కు సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని నిలబడతామని ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ సందీప్ కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు 18 సంవత్సరాలు వచ్చిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఓటును నిజాయితీగా వేయాలన్న అని సూచించారు. ఈ సమావేశంలో ఎం ఈ ఓ నసీం అలి, ఈవో పీఆర్డి ఉమా మహేశ్వర రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, రెవెన్యూ వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.




## రాజనాల బండపై సత్య ప్రమాణాల జోరు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజనాలబండపై శనివారం సత్యప్రమాణాల జోరు కొనసాగింది. ఈ ప్రాంతం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి రాజనాలపై వెలసిన ప్రసన్న ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. కొందరు సొమ్ము పోగొట్టుకున్న వారు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. అనుమానితులు అధిక సంఖ్యలో తరలివచ్చి సత్య ప్రమాణానికి పూనుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయాన్నే అభిషేకము అలంకరణ గావించారు. సత్య ప్రమాణాలకు వచ్చిన భక్తులు స్వామి వారి మహిమలు తెలుసుకొని ప్రమాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు స్థానికులు భక్తులు పాల్గొన్నారు.



## వన వేణుగోపాల స్వామికి అభిషేక పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శనివారం పాలాభిషేకం తో పాటు అభిషేక పూజలు పూజలుఅత్యంత వైభవంగా జరిగాయి. వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

# అపరిశుభ్రతకు ఆనవాలు తొండమాన్ పురం

(మొదటిపేజీ తరువాయి)

చెత్తాచెదారం పేరుకుపోవడం.. రహదారులపైనే మరుగు నీరు పారుతుండడం వల్ల పాదాచారులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులను శుభ్రం చేసే కార్మికులు లేక ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోవడంతో గ్రామంలో నివసించడం కూడా దుర్భరంగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు.

**కూటమి ప్రభుత్వంలో అయినా తొండమాన్ పురం దుస్థితి మారేనా..!**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు పూర్తవుతున్న నేటికీ వైసిపి వాసనలు పోవడం లేదు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసి అక్రమార్కుల భరతం పట్టాల్సింది పోయి నిమ్మకు నీరెత్తినట్టు ఉండిపోయింది. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉన్న తొండమన్ పురం గ్రామానికి పలువురు భక్తులు వస్తుంటారు. అలాంటి గ్రామంలో చక్కటి పారిశుధ్యం నిర్వహించాల్సింది పోయి ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల గ్రామం మొత్తం దుర్గంధ భరితంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నాటి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సొంత ప్రయోజనాల కోసం నిర్మించిన డ్రైనేజ్ కాకుండా గ్రామస్తులకు ఉపయోగకరంగా ఉండే విధంగా డ్రైనేజీని ఏర్పాటు చేయడంతో పాటు గ్రామంలో తక్షణమే పరిశుద్ధ పనులు చేయించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇప్పటికైనా సంబంధిత ప్రజా ప్రతినిధులు అధికారులు తొండమన్ పురం గ్రామాన్ని సందర్శించి, మెరుగైన పారిశుద్ధ్యాన్ని నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలకు ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులతో సమన్వయంగా చేసుకుంటూ రేపు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, శ్రీనివాసరావు సాయుధ దళం, డిఎస్పిలు రవీంద్రారెడ్డి ఏఆర్, చంద్రశేఖర్ ఏఆర్, ఆర్.ఐలు, శివారెడ్డి హరికృష్ణ, రమణారెడ్డి, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.






# రాజకీయ చాణక్యుడు డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం

(మొదటిపేజీ తరువాయి)

కష్టం నచ్చిందని అభిమానులు చెప్తారు. ఎన్నో మంచి పనులతో ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన అజాత శత్రువు ఆయన. అందరినీ కలుపుకుపోవడం ఆయన నైజం.. అందరితో కలిసిపోయిన నాయకుడు నిస్వార్థపరుడు మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం. మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం రాజకీయ జీవితం సర్పంచ్ గా మొదలై,నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలుపొందారు డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం. ప్రజల్లోనే ఉండి వారి కోసం పనిచేశారు. గెలిచిన ప్రతిసారి సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజల కోసం ఏదో చేయాలనే తపన ఆయనలో కనిపించేంది. ఎన్నో అభివృద్ధి పనులు చేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. సౌమ్యుడిగా పేరొందిన ఆయన సర్పంచ్‌గా, టీటీడీ బోర్డ్ సభ్యుడు, మాజీ ఎంపీగా, మాజీ ఎమ్మెల్యేగా,వివిధ పదవుల్లో తన సేవలందించారు మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం. తెలుగుదేశం పార్టీ తరఫున సూళ్లూరు పేట ఎమ్మెల్యే అభ్యర్థిగా తన కుమార్తె డాక్టర్ నెలవలవిజయశ్రీని పోటీ చేయించి సులూరుపేట నియోజకవర్గంలో కనీవిని ఎరుగని రీతిలో భారీ మెజార్టీతో గెలిపించి ఆయన తన పనితీరుతో సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రశంసలు అందుకున్నారు మాజీఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం.

**ఆయన జీవిత ప్రస్థానం తెలుసుకుందాం...** నాయుడుపేట మండలం భీమవరం గ్రామం లో నెలవల వెంకటసుబ్బయ్య, నల్లమ్మ పుణ్య దంపతులకు ప్రథమ సంతానంగా జన్మించారు. అపర చాణిక్యుడు రాజకీయ దురంధరుడు పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు ఓటమి ఎరుగని ప్రజా నాయకుడు ప్రజా సేవకుడు, ప్రజల మెచ్చిన నాయకుడు, నిస్వార్థపరుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం. భీమవరం గ్రామంలో ప్రాథమిక విద్యను అభ్యసించి అనంతరం ఉన్నతి విద్యను గూడూరు ఎస్ కే ఆర్ కాలేజీ మరియు విద్యానగర్ లో చదివి తర్వాత తిరుపతి ఎస్వి.యూనివర్సిటీ నుండి ఎంఏ పట్టా పుచ్చుకున్నారు.డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం. విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలతో విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారు డాక్టర్ నెలవల సుబ్రమణ్యం. డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘాన్ని ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల వారికి బాసటగా నిలిచారు. డాక్టర్ నెల సుబ్రహ్మణ్యం. 1981వ సంవత్సరంలో ఎస్వీ యూనివర్సిటీలో పీజీ చదువుతుండగానే భీమవరం సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం.యువకుడిగా, ఉత్సాహవంతుడిగా, సర్పంచిగా, భీమవరం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం. అనంతరం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నేదురు మల్లి జనార్దన్ రెడ్డి ఆశీస్సులతో ఆయన పిలుపుమేరకు 1996లో తిరుపతి పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేసి 70 వేలు పైచిలుక ఓట్లతో ఎన్నికై చరిత్ర సృష్టించి 37 సంవత్సరాలు వయసులో పార్లమెంట్లు అడుగుపెట్టారు డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం. ఎంపీగా కేంద్ర సహాయంతో తిరుపతి పార్లమెంట్లో ఉన్న ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం. అనంతరం 2004వ సంవత్సరంలో శాసన సభ్యులుగా సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి ఎన్నికై నియోజకవర్గంలో మండలాల్లో, పల్లెల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మరియు 6000 ఎకరాలు పేద ప్రజలకు భూ పంపిణీ చేయించారు డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం. అనంతరం కలియక ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి దేవస్థానం లో శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలకు రెండు పర్యాయాలు తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యుడుగా సేవ చేశారు డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం. 2013 వ సంవత్సరంలో రాష్ట్ర విభజన అనంతరం పరిపాలన దక్షత కలిగిన నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీలో కొనసాగుతూ 2014 మరియు 2019 వ సంవత్సరంలోని ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు పనిచేసి 2020 వ సంవత్సరంలో నవంబర్‌లో సులూరుపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టారు మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం. 2024లో జరిగినఎన్నికల్లో తన కుమార్తె అయిన డాక్టర్ నెలవల విజయశ్రీ ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో పోటీ చేయించి ఒక లక్ష 11 వేల 48 ఓట్లతో ఘన విజయం సాధించి జన హృదయాలను గెలుచుకున్నారు మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం.

**ప్రజల పక్షాన నిలిచే నాయకుడిగా గుర్తింపు...** ఎవరైనా కొంచెం గెలుపు వస్తే చాలు ఆ నాయకుడినీ కలవడం ప్రజలకు అంత సామాన్యం కాదు. అలాంటిది సర్పంచిగా గెలిచి, అసెంబ్లీ, పార్లమెంట్లో అడుగుపెట్టి, ఎంపీగా ,ఎమ్మెల్యేగా, గెలిచి మళ్లీ తన కుమార్తెను సులూరుపేట ఎమ్మెల్యేగా గెలిపించుకుని తన నియోజకవర్గంలో సంచలన విజయం సాధించడమే కాకుండా ఏకంగా ప్రజల మనసుల్లో చోటు సంపాదించుకున్నారు మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం. వరుసగా రెండు సార్లు విజయం సాధించిన వైకాపా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అక్కడ ఉన్నారు. మళ్లీ మూడోసారి వైకాపా ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్యను వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి నియోజక వర్గాన్ని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. ఇన్ని అనుకూల అంశాల మధ్య అక్కడ వైసీపీని మట్టికరిపించడమంటే సామాన్యమైన విషయమా. అటువంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం.

**అందరివాడిగా గుర్తింపు...** తనన్ను నమ్మినవారికి, తనతో నడిచే వారికి, తాను ఉన్న పార్టీకి 100కు 100 శాతం పనిచేస్తూ ఎంత రిస్క్ అయినా తీసుకునేందుకు సిద్ధపడే నాయకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం.నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి నమ్మిన బంటుగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం. 2024 ఎన్నికల్లో తన కుమార్తెకు తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేయించారు. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా, ప్రతి వర్గాన్ని, కులాన్ని, మతాన్ని దగ్గర చేసుకుని సూళ్లూరు పేట నియోజకవర్గ చరిత్రలో అద్భుత విజయాన్ని సాధించి తన కుమార్తెను భారీ విజయంతో ఎమ్మెల్యేగా గెలిపించుకుని ఘన విజయాన్ని సాధించుకోవడంతోపాటు, తనకు ఓటు వేసిన ప్రజలకి, నియోజకవర్గానికి రుణపడుతూ నిరంతరం అభివృద్ధి దిశగా నియోజకవర్గాన్ని నడిపించేందుకు పనిచేస్తున్న తీరు నియోజకవర్గ ప్రజలలో ఆయన పట్ల మరింత అభిమానాన్ని సంపాదించుకున్నారు మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం. నియోజక వర్గంలో ఉంటూ ఆయన ప్రతిరోజు నియోజకవర్గంలోని కార్యకర్తలు నాయకులతో మాట్లాడుతూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ వారికి అండగా ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకరం చుట్టి కుమార్తె ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీకి అండగా ఉంటూ ప్రయాణం సాగిస్తున్నారు నెలవల సుబ్రహ్మణ్యం. ప్రజలా సమస్యలను తీరుస్తూ, తన వద్దకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందుల కలగకుండా ఓటర్లకు సేవకున్నే అనేలా వారి వద్దకే వెళ్లి వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతున్నారు. తన నియోజకవర్గంలో సమస్యలు లేకుండా చూడడమే తన అభిమానమనేలా సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలలో దూసుకుపోతున్నారు. ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజల మనసుల్లో అభిమాన సంపాదించుకుంటున్నారు మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం.

## సంఘమిత్రల ఆత్మీయ సమావేశంలో టీడీపీ, జనసేన నాయకులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సంఘమిత్ర ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సమా వేశం టీడీపీ మండలాధ్యక్షుడు మాధవరెడ్డి జనసేన మండలాధ్యక్షుడు విరుపాక్షి ఆధ్వర్యం లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామీణ మహిళలు లక్ష అధికారులు కావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన డ్వాక్రా సంఘాలు ఎటువంటి అవినీతికి పాల్పడకుండా సభ్యులకు సకాలంలో బ్యాంకుల ద్వారా రుణాలు తీసిస్తూ వాటిని సకాలంలో కట్టించాల్సిన బాధ్యత సంఘమిత్రాలదన్నారు. గత ప్రభుత్వంలో మండలంలో సంఘమిత్రాలు అవినీతికి పాల్పడ్డారని మన కూటం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎవరు అవినీతికి పాల్పడకుండా వారి విధి నిర్వహణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య రాయల్, మోపురిమోహన్ క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్, సుబ్రమణ్యం, రాంబాబు, మహేంద్ర, హరి, సంజీవ, వెంకట రమణారెడ్డి, భీంగనపల్లి రమణ, వడ్డెర సంఘ అధ్యక్షులు సుబ్రమణ్యం, కృష్ణ బాలాజీ నాయక్ హరి నాయక్, శీను మండలంలోని సంఘమిత్రాలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలియని ముద్దాయిలకు జామీను ఇచ్చి మోస పోవద్దు

### అప్రమత్తంగా ఉండాలని టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ విజ్ఞప్తి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా కేసుల్లో తెలియని ముద్దాయిలకు జామీను ఇచ్చి మోస పోవద్దని ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.దీనిని కోర్టు తీవ్రంగా పరిగణిస్తోంది. 2017లో తమిళనాడుకు చెందిన ముద్దాయికి జామీను ఇచ్చిన ఇద్దరికి కోర్టు 25 వేలు చొప్పున జరిమానా విధించింది.క్రైమ్ నెంబరు 31/2017 కేసులో తమిళనాడు రాష్ట్రం తిరువన్నామలైకు చెందిన ఏ.వెల్లికన్నన్ అనే ముద్దాయికి తిరుపతి జిల్లా ఎర్రావారిపాలెంకు చెందిన ఎం.గోబ్రీ నాయక్(47), ఎం.శ్రీరాములు నాయక్(67) కు జామీను ఇచ్చారు. అయితే వారు కోర్టు వాయిదాలకు హాజరు కావడం లేదు.దీంతో ఆర్‌ఎస్ఎస్ ఏడీజె కోర్టు జామీను ఇచ్చిన ఇద్దరికి 25 వేల రూపాయలు చొప్పున జరిమానా విధించింది.ఎర్రచందనం కేసుల్లో తెలియని ముద్దాయిలకు జామీను ఇచ్చే ముందు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ శ్రీనివాస్ సూచించారు.

## మండల కార్యాలయం సర్వాంగసుందరంగా తీర్చిదిద్దిన ఎంపీడీ

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్.పురం మండల కార్యాలయాన్ని సర్వసుందరంగంగా తీర్చిదిద్ది మండల కార్యాలయం చుట్టూ ప్రకృతిని ఆస్వాదించేలా వివిధ రకాల చెట్లు నాటించి ఒక వనంలో మనం ఉండేలా చేసిన ఎస్ఆర్ పురం మండల ఎంపీడీవో మోహన్ మురళికి ఎస్ఆర్ పురం మండల ప్రజలు అభినందనలు తెలిపినారు. ఎస్ఆర్.పురం మండలానికి సుమారు ఐదు నెలల క్రితం ఎంపీడీఓగా మోహన్ మురళి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మండల కార్యాలయానికి పెయింటింగ్ చేయించి మండల కార్యాలయం చుట్టూ వివిధ రకాల చెట్లను నాటించి జనవరి 26వ తేదీ రిపబ్లిక్ డేకి కొత్త శోభ సంచరించుకున్నది.



## బీజేవైఎం ఆధ్వర్యంలో సంవిధన్ గౌరవ అభియాన్

**గూడూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో సంవిధన్ గౌరవ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్‌కుమార్ మాట్లాడుతూ 75 సంవత్సరాల రాజ్యాంగ ఘన చరిత్రను ప్రజలకు వివరిస్తు రాజ్యాంగం అంటే ఒక పుస్తకం కాదు అది మన జీవితానికి దశా దిశాని బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి ఇచ్చిన గొప్పకానుక అన్నారు. కిసాన్‌మోర్చా కన్వీనర్ ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశాన్ని ముందడుగు వేయించారని పేర్కొన్నారు. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం గూడూరు పట్టణ అధ్యక్షులు శివశంకర్, బీజేవైఎం నాయకులు ప్రణయ్ సుమన్, కార్తీక్, కళాశాల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## వ్యాస రచన పోటీల్లో విద్యార్థికి బహుమతి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** 15వ జాతీయ ఎన్నికల దినోత్సవం-2025ను పురస్కరించుకుని ఎన్నికల ప్రాధాన్యతను తెలియ జేసే విధంగా నథింగ్ లైక్ ఓటింగ్ ఐ ఓట్‌ఫర్ ష్యూర్" అన్న అంశంపై నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలో ఎస్‌కెఆర్ జూనియర్ కళాశాల విద్యార్థినికి ప్రథమబహుమతి వచ్చినట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు. మొదటి సంవత్సరం హెచ్ఇసి విద్యార్థి శివగంగ జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో ప్రథమ బహుతి సాధించి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ఉమ చేతులమీదుగా ప్రశంసా పత్రం, మెమొంటోను స్వీకరించినట్లు తెలిపారు. పోటీలలో తమ కళాశాలకు చెందిన శిరీష, బేబీ సౌమ్య, నరసింహులు, షాలేంరాజ్ సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను స్వీకరించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు గెలిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



# ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత : తహసీల్దార్

**వి.కోట, మేజర్‌న్యూస్:** ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యతని ఆ ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పార్వతి అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో 15వ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల సమయంలో పారదర్శకంగా ఓటు వేయాలని సూచించారు. ఓటు రాజ్యాంగం మనకు ఇచ్చిన వజ్రాయుధం లాంటిదని ఆ ఓటు యొక్క ఆవశ్యకతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు ఓటు యొక్క ఆవశ్యకతను వివరించడం ద్వారా వారి తల్లితండ్రులతో ఓటు వేయించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉంటుందన్నారు. ఇప్పటికీ కొన్ని దేశాలలో సాధారణ పౌరులకు ఓటు కల్పించలేని పరిస్థితుల్లో అక్కడి ప్రభుత్వాలు ఉన్నాయని కానీ భారతదేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తున్నారని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయం నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యం.ఆర్.ఐ మోహన్ రెడ్డి, రక్షబట్టలు శాఖ అధికారులు, వీఆర్వోలు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.







## జాతీయ ఓటర్ల దినోత్సవం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో శనివారం ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ప్రతి ఏటా జనవరి 25న భారతదేశం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటోంది. 1950 లో భారత ఎన్నికల సంఘం స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ కేంద్రం ప్రతి ఏటా వేడుకలు నిర్వహిస్తోంది. ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు, ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేందుకు 2011 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు పోత్సహించేలా నేడు పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది "నైథింగ్ లైక్ ఓట్.. ఐఓట్ ఫర్ ష్యూర్" థీమ్‌తో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దేశంలో యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు 2011లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రవేశపెట్టారు. చాలా మంది అర్హత గల యువత ఓటర్లుగా నమోదు చేసుకోవడం లేదని అప్పటి కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్యను అధిగమించేందుకు చొరవ చూపింది. కేంద్ర ఎన్నికల సంఘం అమలులోకి వచ్చిన రోజును ఒక ప్రత్యేక దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. దానికి జాతీయ ఓటర్ల దినోత్సవంగా నామకరణం చేసింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 25న వేడుకగా ఈ రోజును నిర్వహిస్తున్నారు. ఓటుహక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, 18సంవత్సరాలు నిండిన యవతను ఓటర్లుగా నమోదు చేయిస్తుంటారు. ఓటింగ్ ప్రక్రియ, ఓటు ప్రభావం గురించి అవగాహన కల్పించే ప్రచారాలు చేస్తుంటారు. రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది, జూనియర్ కళాశాల సిబ్బంది కలసి ర్యాలీ నిర్వహించారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ రాము మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి లీనార్డ్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని నినాదాలు చేయడం జరిగింది. తహసీల్దార్ రాము మాట్లాడుతూ ఓటు హక్కుతోనే దేశ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని సాధించగలమన్నారు. అందువలన ప్రతి ఒక్కరు ఓటరు నమోదుపై అవగాహన కలిగి ఉండాలని ఈ ర్యాలీని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సివిరెడ్డి దేశాధి ప్రకాష్ రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఎలక్ట్రోల్ అధికారిగా తహసీల్దార్

**వాకాడు, మేజర్‌న్యూస్:** రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా ఉత్తమ అసిస్టెంట్ ఎలక్ట్రోల్ అధికారిగా తహసీల్దార్ ఎస్.రామయ్య ఎంపిక య్యారు. ఈ మేరకు శనివారం తిరుపతి పద్మావతి మహిళా యూనివర్సిటీలో జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బనశ్వర్ చేతుల మీదుగా తహసీల్దార్ ఎస్.రామయ్య బహుమతి అందుకున్నారు. డివిజన్‌లోని ఆరు మండలాల్లో గాను వాకాడు తహసీల్దార్‌కు ఈ అవార్డు రావడం పట్ల మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు అభినందనలు తెలియజేశారు. డిప్యూటీ తహసీల్దార్ సందీప్, ఆర్ఐ అఖిల్ యాదవ్, విఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్ రామయ్యకు అభినందనలు తెలిపారు. రెవెన్యూ కార్యకలాపాలలో తహసీల్దార్ ఎస్.రామయ్య ప్రత్యేకతను చాటుతూ రెవెన్యూ సమస్యలను పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.



# దేశభవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత ఓటింగ్ కీలకం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** దేశ భవిష్యత్ తీర్చిదిద్దడంలో యువత ఓటింగ్ కీలకంగా మారినట్టు తిరుపతి జిల్లా సత్యవేడు ఎస్సై రామస్వామి చెప్పారు. శనివారం స్థానిక రెవెన్యూ డిటి వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ రవి, ఎంఈఓ 2 ఉష,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్యాముల్ అరవింద్,దాస్ డిగ్రీ కళాశాల డిగ్రీ కరస్పాండెంట్ పరంధాంలు హాజరయ్యారు. ఎస్సై రామస్వామి మాట్లాడుతూ యువతరం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనేల ప్రోత్సహించడం కోసమే ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు ఆయన గుర్తు చేశారు. పౌరుల ఓట్లు మాత్రమే స్థానిక, ప్రాంతీయ, జాతీయ స్థాయిలో ఎవరు అధికారాన్ని చేపట్టాలో నిర్ణయిస్తాయన్నారు. ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని సీనియర్ సిటిజన్స్ ఎంఎం రవి వెంకటేశ్వర్ శివప్రసాద్, శైలజ, శ్రీనివాసులు అధికారులు సాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీల్లో విజేతలైన సీనియర్ విద్యార్థులు 9 మందికి,జూనియర్ విద్యార్థులు 9మందికి ఎస్సై రామస్వామి, ఎంఈఓ రవి బహుమతులను ప్రధానం చేసి సర్టిఫికెట్లను అందించారు. అంతకుమునుపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, దాసు డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలసి అధికారులు గాంధీ విగ్రహం నుంచి ఆర్టిసి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్ఐ సురేష్,ఆర్ఎస్ డిటి త్యాగరాజ్,వీఆర్వోలు రాఘవయ్య, శేఖర్, రమేష్, చిట్టిబాబు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సుధాకర్, మాధురి, దాసు డిగ్రీ కళాశాల అధ్యాపకులు పలని పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



# 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**– చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమ రావు, జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమ్ రావు తెలిపారు. శనివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రం లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమములో జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డి ఎఫ్ ఓ భరణి, డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ18 సం. లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. ప్రతి ఓటరు తమ విలువైన ఓటును వినియోగించుకొనే సమయంలో సరైన అభ్యర్థిని ఎన్నుకోవడం పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తుని అభివృద్ధి పథంలో నడిపే నాయకులను ఎన్నుకోవాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ పౌరుడు ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు. 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి యువత బిఎల్ఓ లను సంప్రదించి కచ్చితంగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. కుల, మత, జాతి, లింగ భేదాలు లేకుండా సమాన హక్కుతో ఓటును వినియోగించుకునే అవకాశం మనదేశంలో ఉందని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పక ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవడం చాలా ముఖ్యమని, 18 సంవత్సరాలు నిండినవారు పెదలైనా, ధనికులైనా, చదువుకున్నవారైనా, చదువు లేని వారైనా తమ ఓటు సమాన హక్కుతో వినియోగించుకునే అవకాశం మనదేశంలో ఉంటుందని, ప్రతి ఒక్కరి జీవితంలో ఓటును వినియోగించుకోవడం వారి అదృష్టంగా భావించాలని, ఓటు హక్కు కలిగిన ఇరుగు పొరుగు వారు కూడా తమ ఓటును వినియోగించుకునేలా అవగాహన కల్పించడం భాధ్యతగా భావించాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూలి భారత ఎన్నికల సంఘం ఏర్పాటై ఇప్పటికి 75 సంవత్సరాలు అయ్యాయని, తొలిసారిగా దేశంలో ఎన్నికలు 1950 జరిగాయని, 2011 సం. లో జాతీయ ఓటర్ల దినోత్సవంను మొదట జరుపుకోవడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని, ఓటర్ గా నమోదైన తరువాత ఓటు హక్కుతో పాటూ భాద్యతలు కూడా గుర్తుంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరితో ఓటు హక్కు ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానం, యువ ఓటర్లకు ఎపిక్ కార్డుల పంపిణీ, సీనియర్ సిటిజన్ ఓటర్లకు సన్మాన కార్యక్రమం అతిథుల చేతులమీదుగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఎలెక్షన్ సెల్ పర్య వేక్షకులు వాసుదేవన్, చిత్తూరు ఆర్డిఓ శ్రీనివాసులు, డిస్ట్రిక్ట్ ఐకాన్ మరియు బాస్కెట్ బాల్ క్రీడా కారుడు కె.నాగార్జున, చిత్తూరు అర్బన్, రూరల్, గుడిపాల తహసీల్దార్లు లోకేశ్వరి, కళావతి, చంద్రశేఖర్ రెడ్డి, చిత్తూరు డివైఈఓ చంద్ర శేఖర్, సీనియర్ సిటిజన్లు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## భవిష్యత్తులో వ్యవసాయమే ప్రధాన భూమిక : ఎమ్మెల్యే బొజ్జల

- తల్లిదండ్రులు పిల్లలకూ వ్యవసాయ విధానాలు నేర్పించాలి
- అన్నపూర్ణ దేవి అయిన భూమాతను సంరక్షించుకోవాలి
- రసాయనరహిత ఆహారం అందించడమే నా అంతిమ లక్ష్యం
- పద్మశ్రీ అవార్డీ శ్రీ సుభాష్ పాలేకర్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం శ్రీనివాస ఆడిటోరియంలో డా. పాకనాటి హరికృష్ణ నిర్వహించిన సుభాష్ పాలేకర్ వ్యవసాయం(క్రిషి) కార్యాశాలకు దాదాపు వెయ్యి మంది విద్యార్థులు భాగస్వామ్యులైన ఈ కార్యక్రమానికి పద్మశ్రీ సుభాష్ పాలేకర్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తిరుపతి జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్ ఐఎఫ్ఎస్, వర్సిటీ ఉపకళపతి సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, సిడిసి డీన్ ఆచార్య ఎన్సి రాయుడు, ప్రిన్సిపల్ కేటి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్యఅతిథి శ్రీకాళహస్యం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు విద్యతోపాటు వ్యవసాయ విధానాలను పిల్లలకు అందించాలని కోరారు. ఎవరు ఎన్ని చేసినా చివరికి భూమాతనే స్పృశించాల్సిందేనని ఆయన వ్యాఖ్యానించారు. విద్యార్థులు పరాజయం పాలైనప్పుడు కృంగిపోకుండా శ్రమించి విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, వోర్డ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి డాక్టర్ గంగాధర్, డా. వేణు, డా. చంద్ర, డా. శరత్ బాబు, వర్సిటీ మరియు అనుబంధ కళాశాలల, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

**: జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలుపుతూ, వేడుకలను పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ ఆదేశించారు. శనివారం సాయంత్రం జెసి పేరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడుతూ 76 వ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పూర్తి అయ్యాయని వేడుకలను పండగ వాతావరణం లో ఘనంగా నిర్వహించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలకు మరియు జెండా పతాక ఆవిష్కరణకు అందరు హాజరు కావాలని తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రదర్శించే శకటాలు, వివిధ శాఖల ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాట్లు, విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు స్టేజి డెకరేషన్, పారిశుద్ధ్య నిర్వహణ తదితర పనులు సక్రమంగా ఉండాలని సూచించారు. ఇందులో 8 సాంస్కృతిక కార్యక్రమాలు,11 శకటాలు, 11 వివిధ శాఖల ఎగ్జిబిషన్ స్టాల్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, ఆర్డిఓ రామ్మోహన్, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, డి ఆర్ డి ఎ – వెలుగు పిడి శోభన్ బాబు, డిఈఓ కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నారా భువనేశ్వరిని కలిసిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** బెంగుళూరు టిడిపి ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాతి సంబరాలకు ముఖ్య అతిధిగా వస్తున్న నారా భువనేశ్వరిని బెంగళూరు విమానాశ్రయంలో కలిసి కుప్పం సమన్వయ కమిటీ చైర్మన్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ స్వాగతం పలికారు. కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు లో బెంగళూరు టిడిపి ఫోరం వారు నిర్వహిం చిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరితో పాటు తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్, కల్యాణ దుర్గం ఎమ్మెల్యే అవిలినేని సురేంద్ర బాబు, టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేష్ బాబు పాల్గొనిస్వాగతం పలికారు.



## పాకాలలో ఓటరు దినోత్సవ ర్యాలీ

**– విద్యార్థుల మానవ హారం....**

**పాకాల, మేజర్‌న్యూస్:** మండలంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం నుండి పాకాల ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు రెవిన్యూ సిబ్బందిచే ర్యాలీ తహశీల్దార్ సంతోష్ సాయి ఆధ్వర్యంలో, ప్రభు త్వ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులతో ర్యాలీ శనివారం ప్రిన్సిపాల్ మొహిద్దిన్ భాష, కళాశాల సిబ్బందిచే నిర్వహించారు. విద్యార్థులచే మానవ హారం చేపట్టారు. ఈ సందర్భంగా పాకాల తహశీల్దార్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్లను చైతన్య పరిచేందుకు పాకాలలో ర్యాలీ నిర్వహించామని తెలిపారు. 18సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించామని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, 17సంవత్సారాలు నిండిన ప్రాస్పెక్టివ్ వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని,తమ ఓటు హక్కును ఎన్నికలలో ప్రతి ఓటర్ తప్పక వినియోగించుకోవాలని సూచించారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం నుపురస్కరించుకొని పాకాల తాసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ ను శాలువా కప్పి ప్రముఖులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిటి కళ్యాణ్, జూనియర్ అసిస్టెంట్ వినోద్, వి.ఆర్.ఓలు చక్రపాణికృష్ణ పిళ్ళై, నిరోష, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేదల కోసమే ఈటీపీ ప్లాంట్ నిర్మాణం : ఎమ్మెల్యే భాను

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపాలిటీ పరిధిలోని మాన్యువల్ డైయింగ్ యూనిట్లు నడిపేవారు నిరుపేద కుటుంబాలకు చెందిన వారని వారి కోసమే ఈటీపి ప్లాంటును నిర్మించినట్లు నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ పేర్కొన్నారు.శనివారం ఎమ్మెల్యే ను మాన్యువల్,మిషనరీ డైయింగ్ యూ ని ట్ ల వారు కలిశారు..మిషనరీ డైయింగ్ యూ ని ట్ లు నిర్మించుకున్న వాళ్లు తమ సొంత ఈటీపీ ప్లాంట్లను ఏర్పరచుకొనే శక్తి కలిగి ఉన్నవారు కావున, మాన్యువల్ డైయింగ్ యూనిట్ల ఉపయోగానికి అనుకూలంగా ఈటీపి ప్లాంటును నాడు టిడిపి ప్రభుత్వం నిర్మించడం జరిగిందన్నారు. ఈ దిశగా డయింగ్ యూనిట్లు వారు రంగు నీటిని పారిశుధ్యం లోపం లేకుండా మాన్యువల్ డైయింగ్ యూనిట్ల రంగు నీటిని ఈటీపి ప్లాంట్‌కు తరలించేలా, మిషనరీ డైయింగ్ యూనిట్లు కలిగి ఉన్న వారు సొంత ఈటీపీ ప్లాంట్లు ఏర్పాటు చేసుకో వాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు.



## ఉత్తమ అవార్డుకు ఎంపికైన పుల్లూరు సర్పంచ్

**– గల్లీ నుంచి ఢిల్లీ కి చేరుకున్న ఉత్తమ సర్పంచి భవ్య పవన్ దంపతులు**

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు గ్రామ సర్పంచ్ భవ్య పవన్ ఆధ్వర్యంలో పుల్లూరు పంచాయతీలో పారిశుధ్య పనులు వీధిలైట్లు మురిగినీటి కాలువలు శుభ్రత సిమెంట్ రోడ్డు త్రాగునీరు వంటివి ప్రజలకు ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందించి గ్రామ అభివృద్ధికి తోడ్పడడంతో వీరి సేవలను గుర్తించి జనవరి 26వ తేదీ రిపబ్లిక్ డే రోజు ఉత్తమ సర్పంచిగా అవార్డుకు ఎంపిక చేశారు.. అలాగే పుల్లూరు గ్రామంలో జల జీవనం మిషన్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేశారు వీరు జనవరి 26వ తేదీ రాష్ట్రపతి ద్రౌపతి ముర్మా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు.





# మీ భద్రతే మీ కుటుంబానికి రక్ష

- రోడ్డు భద్రత నియమాలను పాటించండి
- సురక్షితంగా గమ్యాన్ని చేరండి
- వాహన చోదకులకు ఎంపీ దగ్గుమళ్ళ దిశా నిర్దేశం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మీ భద్రతే మీ కుటుంబానికి రక్ష,ఏకాగ్రతతో వాహనాన్ని నడపితే సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవచ్చు నని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. వాహన చోదకులకు దిశా నిర్దేశం చేసారు. శనివారం చిత్తూరులోని క్యామ్ ఫోర్డ్ స్కూల్లో జరిగిన 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలకు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అంతకు ముందు పాఠశాలకు చేరుకున్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, డిటిసి నిరంజన్ రెడ్డి, యం.వి.ఐ అధికారులు రాజేశ్వరరావు, నర్సింహుల, ట్రాఫిక్ సిఐ నిత్యా బాబు లకు,ఆ పాఠశాల కరస్పాండెంట్, అధ్యాపకులు, విద్యార్థులు సాదర స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల అవగాహన సదస్సును ముఖ్య అతిధులు ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడారు.. మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాని.., అయితే ఏకాగ్రతగా వాహనాలను నడిపితే.., సురక్షితంగా తమ గమ్యాలను చేరుకోవచ్చునన్న విషయాన్ని ప్రతి వాహన చోదకుడు గ్రహించాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం కూడా పటిష్ట చర్యలను చేపడుతుందన్నారు. ఇందులో భాగంగానే జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలకు శ్రీకారం చుట్టుందని ఆయన గుర్తు చేశారు. మరీ ముఖ్యంగా వాహనాలకు ఆటోమేటిక్ డోర్లను ఏర్పాటు చేయడం ద్వారా కూడా యాక్సిడెంట్ తగ్గించేందుకు వీలవుతుందని చెప్పిన ఎంపీ దగ్గుమళ్ళ ఈ విషయాన్ని పరిశీలించాలని, తాను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానన్నారు. ఈ ఉత్సవాలు ప్రారంభమై నేటికీ 36 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయని ఆయన పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించి.., విలువైన ప్రాణాలను కాపాడాలని..కాపాడుకోవాలనీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు తెలిపారు.డిటిసి నిరంజన్ రెడ్డి, యం.వి.ఐ అధికారులు రాజేశ్వరరావు, నర్సింహుల, ట్రాఫిక్ సిఐ నిత్యా బాబు మాట్లాడుతూ,వాహనాల కండీషన్ను వాహన చోదకులు



ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ ఉండాలని.., తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు చెక్ పెట్టగలమన్నారు. కాగా .. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రవేట్ పాఠశాలల వాహనాలన్నీ చాలావరకు కండిషన్ లోనే ఉన్నాయని,.. అయితే లైసెన్సు లేని డ్రైవర్ చేతికి స్కూల్ వాహనాన్ని ఇవ్వద్దంటూ.. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యానికి సూచించారు. రోడ్డు భద్రతకు సంబంధించి సలహాలు సూచనలు ఇచ్చేందుకు ఆర్టిఏ అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని వారు తెలియజేశారు.

## చంద్రగిరి కోటలో ఘనంగా జాతీయ పర్యాటక దినోత్సవ వేడుకలు

తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్: శనివారం చంద్రగిరి కోటలో జాతీయ పర్యాటక రంగ దినోత్సవం సందర్భంగా ఏ.పి టూరిజం రీజనల్ డైరెక్టర్ రమణ మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం.జనార్ధన రెడ్డి పేర్కొన్నారు. స్థానిక చంద్రగిరిలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల విద్యార్థులు మరియు శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు కలిసి ఏపీ టూరిజం రీజినల్ డైరెక్టర్ రమణమూర్తి ఆధ్వర్యంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు. ఎంతో చారిత్రాత్మక ఘనత కలిగిన చంద్రగిరి కోట నందు జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఏపీ టూరిజం రీజినల్ డైరెక్టర్ డా. రమణ మూర్తి మాట్లాడుతూ చారిత్రాత్మక కట్టడమైన చంద్రగిరి కోట యొక్క చరిత్రను, స్థానికంగా ఉన్నటువంటి పర్యాటక ప్రదేశాలను గూర్చి విద్యార్థులకు తెలియజేసి వాటి గూర్చి వివిధ రకాల పోటీలను (చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ ) నిర్వహించారు. అలాగే పర్యాటక ప్రదేశాల గురించి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ అయిన యూట్యూబ్ ,ట్విట్టర్, ఫేస్బుక్ ,ఇంస్టాగ్రామ్ మొదలగు వాటిని ఉపయోగించి విస్తృత ప్రచారం చేపట్టాలని తద్వారా ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థను అభివృద్ధి పథంలో నడిపించాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తెలియపరిచారు. చంద్రగిరి మండల ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞాన విహార యాత్రలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని, ఆహ్లాదమును అందిస్తాయని ,మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే శారీరక ఎదుగుదలతో పాటు విద్యా నైపుణ్య అభివృద్ధి కూడా పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రస్తుత సమాజానికి అనుగుణంగా ఆలోచనలను, సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలని, తమ నూతన ఆవిష్కరణల ద్వారా సమాజానికి, దేశానికి గొప్ప కీర్తిని అందించాలని సూచించారు. మన చుట్టూ ఉన్న సమాజంలోని గొప్ప వారి స్ఫూర్తితో వారి ఆశయ సాధనలో భాగంగా తమ అభివృద్ధితో పాటు సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారిని ఎస్.లలిత కుమారి, బాల బాలికల పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








## ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్‌రేను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్

**కోట, మేజర్‌న్యూస్:** కోట ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్సరే స్కాన్ ను ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రారంభించారు. ఆసుపత్రిలో నూతన కమిటీ ప్రమాణస్వీకారానికి పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. కోట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గతంలో ఎన్నడూ లేనట్లుగా రూపుదిద్దుతానని అక్కడ ఉన్న ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ స్థలాన్ని రుక్మిణి అమ్మగారు విరాళంగా ఇచ్చారని అందుకుగాను ఈ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె పేరిట పెట్టాలని పేర్కొన్నారు. ఆసుపత్రి డాక్టర్ రూప వచ్చినప్పుడు నుంచి రోగులు సంఖ్య బాగా పెరిగిందని, చిన్నపిల్లలను బాగా చూసుకుంటుందని పేర్కొన్నారు. ఈ చుట్టుపక్కల మూడు మండలాలలో ఇది చాలా ఉన్నతమైన ఆసుపత్రి అని అక్కడ ఉన్న ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, చిల్లకూరు, దశరథ రామిరెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి, షేక్ జలీల్, వాకా విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరంలో వైభవంగా శ్రీ వేంకటేశ్వర భక్తి చైతన్య యాత్ర

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** శ్రీ వేంకటేశ్వర భక్తి చైతన్య యాత్ర భక్తుల మధ్య శనివారం విజయనగరం జిల్లా కేంద్రంలో విజయవంతంగా సాగింది. ఈ యాత్రలో 1200 మంది భక్తులు పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి), హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్తంగా టిటిడి ప్రాంగణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పూజల అనంతరం యాత్ర ప్రారంభమైంది. మొదట శ్రీ బాల త్రిపుర సుందరీ సమేత ఈశ్వరాలయం, శ్రీ జగన్నాథ స్వామి వారి ఆలయం, శ్రీ భద్రకాళి సమేత వీర భద్ర స్వామి వారి ఆలయాలలో ప్రత్యేక హారతులు నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర భక్తి చైతన్య యాత్రలో భజన, కోలాటం, తప్పెట గుళ్ల ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. భక్తుల "జయ గోవింద" నామస్మరణతో యాత్ర సాగింది. ఈ యాత్రలో 300 మంది శ్రీవారి సేవకులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పసుపు నీటితో వీధులను శుభ్రం చేసి హారతులు, టెంకాయలు కొట్టి యాత్రను ఘనంగా స్వాగతించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్నవిశాఖపట్నం సాధుమఠంకు చెందిన పూర్ణానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ, టిటిడి దేశవ్యాప్తంగా కళాబృందాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. టిటిడి ఆధ్యాత్మిక ప్రవచనాలు భక్తుల జీవితాలను చైతన్యవంతంగా మార్చేందుకు తోడ్పడుతున్నాయని ప్రశంసించారు. ఈ యాత్ర భక్తుల ఆధ్యాత్మిక చైతన్యానికి దోహద పడటంతో పాటు, విజయనగరంలోని ప్రజల భాగస్వామ్యాన్ని గొప్పగా చాటిచెప్పింది.



# రైతు ఉత్పత్తి దారుల సంఘం నిధులు గోల్ మాల్!

- అకౌంట్లు సీజ్ చేసిన బ్యాంకు అధికారులు
- అందరి సొమ్ము కాజేసిన మొదటి లీడర్లు

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** రైతులను గ్రామస్థాయిలో 15-20 మంది సభ్యులు సమూహాంగా సమీకరించి సంఘాలను సముచితమైన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేయడమైనది.మెరుగైఐ ఉత్పాదకత కోసం , వ్యవసాయ ఉత్తమ పద్ధతుల ద్వారా రైతు సామర్థ్యాన్ని బలోపేతం చేయడం వంటి కార్యాక్రమాలు చేయడం వంటి ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఎఫ్‌పిఓల ఏర్పాటు, అభివృద్ధిని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు, వారి ఏజెన్సీలు చురుకుగా ప్రోత్సహిస్తాయి, మద్దతు ఇస్తాయి, వ్యవసాయ రంగ ఏజెన్సీలలో వివిధ కేంద్ర-ప్రాయోజిత, రాష్ట్ర నిధుల పథకాల నుండి ఆర్థిక వనరులను ఉపయోగిస్తాయి. పౌర సమాజ సంస్థలు, పరిశోధన సంస్థలు, కన్సల్టెంట్‌లు, ప్రైవేట్ రంగ ఆటగాళ్లు, బలమైన, ఆచరణీయమైన ఉత్పత్తిదారు యాజమాన్యంలోని ఎఫ్‌పిఓల అభివృద్ధికి దోహదపడే ఏదైనా ఇతర సంస్థను కలిగి ఉన్న సంబంధిత ప్రమోటర్ బాడీ ద్వారా భాగస్వాముల కూటమిని సృష్టిం చడం ద్వారా ఈ లక్ష్యం సాధించబడుతుంది. ఆర్ఐలను ఎంచుకునే పద్ధతి, బడ్జెట్‌లు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలతో సహా ఎఫ్‌పిఓల ప్రమోషన్ కోసం వివరణాత్మక మార్గదర్శకాలు ఈ పాలసీకి జోడించ బడ్డాయి. ఇవి ఎఫ్‌పిఓ ప్రమోషన్‌లో నిమగ్నమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీలకు మార్గనిర్దేశం చేయడానికి, ఎఫ్‌పిఓలను నిర్మించే దృష్టిని సాధించడానికి వివరణాత్మక రోడ్‌మ్యాప్‌ను అందించడానికి ఉద్దేశిం చబడ్డాయి, ప్రత్యేకించి కేంద్ర పథకాల కింద నిధులు ఎఫ్‌పిఓలను ప్రోత్సహించడానికి ఉపయోగించబడుతున్నాయి. అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాలు ఎఫ్‌పిఓలను ఉపయోగిస్తున్నట్లయితే వారి స్వంత స్వతంత్ర మార్గదర్శకాలను అభివృద్ధి చేయడానికి స్వేచ్ఛగా ఉన్నాయి. దీని కోసం రాష్ట్ర బడ్జెట్ నిధులు కూడాకేటాయించినది.ఇదిలా ఉండగా చౌడేపల్లి మండలం లో ఎఫ్‌పిఓలు మొత్తం 146 గ్రూపులు ఉన్నాయి. అందులో బ్యాంకు లింకేజి, ఎఫ్‌పిఓలలో సుమారు 60 గ్రూపులకు లోన్లు మంజూరు చేశారు.అందులో 15 గ్రూపులు మాత్రం మొండి బకాయిలు బాకీ పడ్డాయి. అందులో చారాల గ్రామ పంచాయతీలో సుమారు 8 గ్రూపులు ఉన్నాయి.అందులో శ్రీవెం కటేశ్వరా రైతు ఉత్పత్తి దారుల సంఘంలో నిధులు గోల్ మాల్ అయ్యాయి. ఈ నిధులు గోల్మాల్‌పై ఆర్ఐలు ఎన్నిసార్లు గ్రూపు సభ్యుల చుట్టూతిరిగిననూ ఎవరూ పట్టించుకోక పోగా బ్యాంకువారు గ్రూపు సభ్యుల అకౌంట్లు కూడా సీజ్ చేయడమైనది.ఇటువంటి ఆర్థిక నేరగాళ్ళ వలన గ్రామం లో ఎన్నో సమస్యలు పుట్టుకొస్తున్నాయి.అంతే కాకుండా గ్రూపు సభ్యులను అందరినీ మోసం చేసిన మొదటి గ్రూపులీడర్ పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ప్రజలు గుసగులాడుచున్నారు.అంతే కాకుండా వెంటనే ఉన్నతాధికారులు ఆడిట్ నిర్వహించాలని,ప్రజలు కోరుచున్నారు.

# ఓటు వేయడంపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు ఎల్ఐసి కాలనీ సమీపంలో ఉన్న సెయింట్ జేవియర్స్ పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటు వేయడం మరియు ఓటు నమోదు ప్రక్రియ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఓటు వేసే ప్రక్రియ నమూనాను విద్యార్థులచే డ్రామా రూపంలో చేశారు. పాఠశాల ఉపాధ్యాయులను నాయకులుగా నియమిస్తూ, విద్యార్థుల చేత ఓట్లు వేయించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ ఓట్లు వేసి గెలిచినటువంటి ఉపాధ్యాయుడు మనోజ్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ షేర్లి బహుమతి అందించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఓటు మీ హక్కు ఓటు, మీ బాధ్యత, ఓటు అవినీతిపై వేటు, అభివృద్ధికి చోటు అని అన్నారు. విద్యార్థులకు ఓటు వేయడంపై అవగాహన కల్పించి వారి తల్లిదండ్రులకు తెలపాలని తెలిపారు.

# పీజిఆర్ఎస్ గ్రీవెన్స్ అర్జీలను వ్యక్తిగతంగా విచారించాలి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పి.జి.ఆర్.ఎస్ గ్రీవెన్స్ అర్జీలను వ్యక్తిగతంగా విచారించి జిల్లా కలెక్టర్ వారికి నివేదిక పంపించాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ అధికారులను కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారము పీజీఆర్ఎస్ వీడియో కాన్ఫరెన్స్ ఉదయం 9 గంటలకు మొదలవు తుందని, అధికారుల హాజరు ఉదయం 9 గంటలకే తీసుకుంటారు కాబట్టి పెద్దపంజాణి మండల స్థాయి అధికారులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయము, తహసిల్దారు కార్యాలయము తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ ప్రతి సోమవారము పీజీఆర్ఎస్ వీడియో కాన్ఫరెన్స్ కు ఉదయం 9 గంటలకే హాజరు కావలని ఎంపీడీవో కోరారు. వీడియో కాన్ఫరెన్స్ పూర్తి అయ్యేవరకు తప్పనిసరిగా అధికారులు అందరూ వీడియో కాన్ఫరెన్స్ హాలులోనే ఉండాలన్నారు. పీజిఆర్ఎస్ గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారి వ్యక్తిగతంగా విచారణ జరిపి విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ వారి కార్యాలయానికి పంపాలన్నారు. అర్జీదారునితో స్వయంగా మాట్లాడి పి.జి.ఆర్.ఎస్ పిటిషన్ పరిష్కరించవలనని కూడా ఎంపీడీవో అధికారులను కోరారు.

# ఎస్ఎఫ్ఐ మహిళా అధ్యక్షురాలుగా ప్రవళ్ళిక



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పట్టణం ఎస్ఎఫ్ఐ పట్టణ మహిళా అధ్యక్షురాలుగా దాసరి ప్రవళ్ళిక ఎన్నికయ్యారు. శ్రీకాళహస్తి పట్టణం పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో శనివారం శ్రీకాళహస్తి పట్టణం ఎస్ఎఫ్ఐ పట్టణ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా దాసరి ప్రవళ్ళికను పట్టణ అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ తీర్మానించారు. విద్యార్థులు, విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని దాసరి ప్రవల్లిక తెలిపారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు చుట్టు గురవయ్య, డేవిడ్, మునిలక్ష్మీ, రాధమ్మ, నాగరాజు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** దేశంలోని ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పెనుమూరు తహసిల్దార్ శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో, రెవెన్యూ సిబ్బందితో పెనుమూరు పురవీధుల్లో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక చెక్ పోస్ట్ కూడలి గాంధీ విగ్రహం వద్ద ఓటు హక్కుపై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే పెనుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ శారద మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరి హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ఈ ఓటు హక్కుని సద్విని ఏం చేసుకోవాలి అని కోరారు అనంతరం ఎన్ఎస్ఎస్ పిఓ ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కుల మత ప్రాంతా వర్గ భాష లింగాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సమానమైన ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించింది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ర్యాలీ మానవహారం తో పాటు ఓటు హక్కు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రబాబు మురుగన్ ఉమాపతి ఆంజనేయులు మధు ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పెళ్లకూరు మండలంలోని రెవిన్యూ కార్యాలయ ఆవరణంలో శనివారం ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని స్థానిక తహసీల్దార్ ఎస్. ద్వారకానాద్ రెడ్డి అన్నారు. ముందుగా మండలంలోని విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. సీనియర్ సిటిజన్లను తహసీల్దార్ ద్వారకానాద్ రెడ్డి శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ యువరాజు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి, గ్రామ రెవిన్యూ అధికారులు భూదనం రమేష్,సుధాకర్, సుమతి, మోబీనా తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** బెంగుళూరు –నాయుడు పేట జాతీయ రహదారి రంగంపేట క్రాస్ వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందాడు. వివరాలు మండలంలోని తేనెపల్లి పంచాయితీ బిడారమట్ట దళిత వాడికి చెందిన నాగరాజు కుమారుడు నవీన్ (28 ) శుక్రవారం రాత్రి రంగంపేట క్రాస్ వద్ద ఇంటికి వెళ్లడానికి గుర్తు తెలియని వాహన ఢీకొని నవీన్ అక్కడికక్కడే మృతి చెందాడు శనివారం సీఐ కృష్ణమోహన్ నవీన్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేస్ దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుపతిలో ఘనంగా ప్రారంభమైన విమెన్ ఆర్ట్ షో

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతికి చెందిన ఎనిమిది మంది మహిళా చిత్రకారుల బృందం శ్రీ పద్మావతి చిత్రాలయం పేరిట రెండు రోజులపాటు చేపట్టిన విమెన్ ఆర్ట్ షో శనివారం హోటల్ ఉదయ్ ఇంటర్నేషనల్ లో ఘనంగా ప్రారంభమైంది. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. దుర్గాభవాని, ప్రముఖ రచయిత ఆర్ఎం ఉమామహేశ్వర రావు, జనసేన తిరుపతి ఇంచార్జి కిరణ్ రాయల్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనం చేసి ఆర్ట్ షో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక జీవన శైలిలో కూడా మన సంస్కృతిలో భాగమైన చిత్రకళను తర్వాతి తరానికి అందించేందుకు మహిళలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. తంజావూరు, నిర్మల్, కలంకారీ, మధుబని, స్టిల్ ఆర్ట్ తదితర చిత్ర కళల్లో ప్రతిభ చాటిన మహిళా చిత్రకారులను ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం మహిళా చిత్రకారులు ప్రదర్శించిన వివిధ రకాల పెయింటింగ్స్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్టిస్టులు కిరణ్ కుమారి, గాయత్రి దేవి, బత్తుల అర్చన, రాగిమాను శ్రీదేవి, లావణ్య, జానకి, ఊర్మిళ, సాయి దివ్య, వేమన విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు మల్లారపు నాగార్జున, రచయిత మన్నవ గంగాధరం తదితరులు పాల్గొన్నారు.



# ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణ




**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** తరగతిగది బోధనలో డిజిటల్ వనరుల వినియోగం" అనే అంశంపై కార్వేటి నగరం డైట్ కళాశాల యందు ఉమ్మడి చిత్తూరు జిల్లా కు చెందిన 100 మంది ఎస్ జి టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంకేతికత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితులలో కృత్రిమ మేధ వంటి నూతన సాంకేతికతలను ఉపాధ్యాయులు అందిపుచ్చుకొని తమ తరగతి గది బోధనను మెరుగుపరుచుకోవాలని సూచించారు. శిక్షణ సంచాలకులు మరియు డైట్ లెక్చరర్ చెంగల్ రాజు మాట్లాడుతూ కృత్రిమ మేధ అంశంపై ఉపాధ్యాయులకు ఇలాంటి శిక్షణా కార్యక్రమం మునుపెన్నడూ నిర్వహించలేదని, ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని మరింతగా తమ బోధనను మెరుగుపరచుకోవాలని, విద్యార్థులకు ఆసక్తిదాయకంగా బోధించాలని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నీలకంఠయ్య, మనోహర్, కల్పన, శశిరేఖ గార్లు రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించారు. తదుపరి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను, స్కూల్ అసిస్టెంట్లను రెండు వేరువేరు గ్రూపులుగా చేసి నూతన డిజిటల్ వనరులపై అనుభవ పూర్వక శిక్షణను అందజేశారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు తమ మొబైల్ ఫోన్లు, లాప్టాప్ మరియు ట్యాబ్ లలో తాము నేర్చుకున్న అంశాలను స్వయంగా ప్రయత్నించి అవగాహన కలిగించుకున్నారు. కార్యక్రమంలో డైట్ లెక్చరర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది, ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన 100 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- విద్యాసంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో వారం రోజులుగా జరుగుచున్న వార్షిక క్రీడోత్సవాల ముగింపు సమావేశానికి బిసిఎన్ విద్యాసంస్థల అధినేత బి.సి నాగరాజ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందింప జేసి ఆరోగ్యాన్నిస్తాయని అన్నారు. గెలుపోటములు రెండు సమానంగా స్వీకరించాలని విద్యార్థులకు సూచించారు. యువత క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్రీడల ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, క్రీడలు వల్ల స్నేహబంధం, నాయకత్వ లక్షణాలు బలపడుతాయని సూచించారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. అనంతరం వివిధ క్రీడా పోటీలు, ఫుట్ బాల్, క్రికెట్, బాస్కెట్ బాల్, టెన్నిస్, వాలీ బాల్, టేబుల్ టెన్నిస్, చెస్,క్యారమ్స్, కబాడీ, రన్నింగ్ రేస్ లలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మరియు అధ్యాపకులకు కళాశాల చైర్మన్ బి.సి నాగరాజ్ , వైస్–చైర్మన్ డా ఎన్. సునీల్ రాజ్, సీఈఓ ఎన్. సాగరాజ్, ప్రిన్సిపాల్ డా ఎస్. సుధాకర బాబు వైస్–ప్రిన్సిపాల్ డా ఎస్. బాస్కరన్, ఫీజికల్ డైరెక్టర్ సతీష్, ట్రోఫీలు, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమములో వివిధ విభాగిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి నాట్ల యంత్రాన్ని పరిశీలించిన ఏఓ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్ కే వి బి పేట గ్రామంలో శ్రీ హరి అను రైతు పొలంలో వరి నాటు యంత్రంతో – 37 వరి రకం 4 ఎకరాల్లో నాటడం జరిగింది, ఎకరానికి వరి నాటడానికి 4200 రూపాయలు ఖర్చు అయిందని రైతు తెలిపారు. రైతు పొలాన్ని వ్యవసాయ శాఖ అధికారిని హేమలత ఏఈవోలు గాయత్రి హేమాద్రి సిబ్బంది పరిశీలించారు.

# విద్యార్థులకు విద్యా సమాగ్రి పంపిణీ



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని రామనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పలువురికి స్థానిక బిలీవ్ ఎఫెక్ట్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. శనివారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో బిలీవ్ ఎఫెక్ట్ సర్వీస్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శరవణ ఆధ్వర్యంలో ఎస్ఐ రామస్వామి, ఎంఈఓ రవి విద్యా సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. వాటర్ బాటిల్స్, నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, స్కేల్స్, రబ్బరు తదితర విద్యాసామగ్రిని 50 మంది పిల్లలకు అందించారు. ఎస్ఐ రామస్వామి మాట్లాడుతూ పిల్లల్లో విద్యాసామర్థ్యాలు పెరిగేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రాథమిక దశలో పాఠ్యపుస్తకాలు సంబంధించి పిల్లలకు సులువైన పద్ధతిలో బోధించాలన్నారు. ప్రతి విద్యార్థికి ప్రాథమిక స్థాయి పునాది వంటిది అన్నారు. ప్రాథమిక విద్యా దశ నుంచే పిల్లల్లో క్రమశిక్షణ ఉండేలా చొరవ చూపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గీత, ఉపాధ్యాయులు గురునాథం, బిలీవ్ ఎఫెక్ట్ సర్వీస్ ట్రస్ట్ ట్రెజరర్ కృష్ణవేణి, సభ్యులు కార్తీక్, శశికళ, రంజిత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు డిప్యూటీ తహసీల్దారు జగన్మోహన్ ఆధ్వర్యంలో శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ఈ వేడుకలు చేశారు. రెవిన్యూ ఉద్యోగులు అందరూ ఓటు హక్కు గురించి ప్రతిన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దారు జగన్మోహన్ మాట్లాడుతూ.. ఓటు ప్రతి ఒక్కరికీ వజ్రాయుధం అని చెప్పారు. నోటుకు ఓటును అమ్ముకోవద్దని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం అని తెలిపారు. అనంతరం సీనియర్ ఓటర్లను దుశ్శాలువ, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వేయరు హరినాథ్, ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్ సురేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## సబ్ జైలును సందర్శించిన 12వ అదనపు జిల్లా జడ్జి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** హైకోర్టు ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి పట్టణం సబ్ జైలును శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్ శ్రీనివాస్ నాయక్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, కోర్ట్ సిబ్బంది, సబ్ జైలు సిబంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క రిమాండ్ ఖైదీలకు తప్పక చట్టంపై అవగాహనా కలిగివుండాలి అన్నారు. బెయిల్ గురించి ఉచిత న్యాయం, న్యాయ చట్టం...మొదలైన చట్టాలపై అవగాహనా కల్పించారు. మీ పరిసర ప్రాంతాలు పరిశుబ్రముగా ఉండాలని తెలిపారు. మీకు ఏ సమస్యవున్న ఒక అర్జీ రూపంలో ఇచ్చినచో మీ సమస్య పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలను గౌరవిస్తాం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి భారతీయ జనతా పార్టీ శ్రీరామ్ నగర్ కాలనీ శక్తి కేంద్రం107,109,110 పోలింగ్ బూత్ అధ్యక్షులు ప్రియాంక, అరుణ, లత ఆధ్వర్యంలో సంవిధన్ గౌరవ దివస్ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అతిథులుగా తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కంద్రిగ ఉమా, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్ పాల్గొన్నారు. ముందుగా వార్డు సభ్యులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి భారత రాజ్యాంగం పట్ల అవగాహన కల్పిస్తూ మొదటి పేజీని వార్డు సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం వార్డు సభ్యులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఘనంగా నిరంజన్ బాబు జన్మదిన వేడుకలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ ఎం, నిరంజన్ బాబు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా రేణిగుంట అభయ క్షేత్రం నందు అన్నదానం, ఉచిత కంటి వైద్య శిబిరం, రక్తదాన క్యాంపులను నిర్వహించడం తనకు చాలా సంతోషదాయకమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రాం పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలో కళాశాల బోధన బోధన సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎండి పుత్తూరులో పాగింగ్



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని యండి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో దోమల నివారణకై పాగింగ్ చేయించడమైనది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల వర్షాలకు అలాగే పొలాల్లో నాట్లు వేయబడి దోమలు పెరిగాయి. దోమల వల్ల గ్రామస్తులు ఎటువంటి ఇబ్బందుల పడరాదని నిన్నటిరాత్రి పాగింగ్ చేయించడమైనదని తెలియజేశారు.

## జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పేడు తహసీల్దార్ కార్యాలయం నుంచి ఏర్పేడు కూడలి వరకు తహసీల్దార్ భార్గవి అవగాహన ర్యాలీ చేపట్టారు. కూడలిలో విద్యార్థులుతో కలసి మానవహారం నిర్వహించారు. ఓటు మనకు హక్కే కాదు.. బాధ్యత కూడా అని తెలియజేసారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సౌభాగ్యం, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు నల్లపాలెం శివయ్య, ఆర్ ఐ సుబ్రహ్మణ్యం, ఏర్పేడు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని మండల తాసిల్దార్ నాగరాజు అన్నారు. కార్వేటినగరం బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. 60 సంవత్సరాలు పైబడిన ఓటర్లను ఘనంగా సన్మానించారు. మండలంలో ఉన్న అన్ని పాఠశాలల్లో ఓటర్ల దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కును వినియోగించుకునేటప్పుడు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకూడదని జిల్లా విద్యాశిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. శేఖర్ అన్నారు. కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఐటిఐ, జూనియర్ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది బిఎల్వోలు పాల్గొన్నారు.




## ఘనంగా సంవిధాన్ గౌరవ్ కార్యగోష్టి




**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో ఘనంగా సంవిధాన్ గౌరవ్ గోష్టిలి నిర్వహించారు. భారత రాజ్యాంగ చట్టాలను గౌరవిస్తూ ప్రజల్లోకి అవగాహన పరచడానికి, రాజ్యాంగ రూపకర్త భారతరత్న అంబేద్కర్ కృషిని ఆశయాలను సమాజంలో అందరికీ తెలియ చెప్పే సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని డిసెంబర్ 25 నుండి జనవరి 25 వరకు దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేపట్టడం జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ మార్గదర్శకత్వంలో సంవిధాన్ గౌరవ దివస్ నిర్వహిస్తూ 75 సంవత్సరాలు రాజ్యాంగం రాసి పూర్తయిన సందర్భంగా గత పాలకులు చేసిన మార్పులు చేర్పులు ప్రజలకు ఏ విధంగా నష్టం కలిగించిందో వివరించే కార్యక్రమం చేపట్టారు. శనివారం సిఎన్ఆర్ కళాశాల 400 విద్యార్థులతో సంవిధాన్ కార్యగోష్టి నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు విచ్చేశారు. చిట్టిబాబు కొల్లా రాజ్యాంగ పీఠికను పరిచయం చేసి రాజ్యాంగంలోని ముఖ్య అంశాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ రాజ్యాంగంలో హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉన్నాయి వాటిని సక్రమంగా నిర్వర్తించినప్పుడే దేశం బాగుంటుంది రాజ్యాంగానికి గౌరవం ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు. కళాశాల చైర్మన్ లోకేష్ గమాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన కృషి గురించి వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమాదేవి, బిజెపి నాయకులు రవికుమార్, బ్రహ్మానంద రెడ్డి, చిట్టిబాబు, మోహన్ నాయుడు, రెడ్డి మస్తాన్, సోమనాథ్ గౌడ్, ధనుంజయ నాయుడు, సాయి ప్రతాప్, శివకుమార్, సుభాష్ గోపి, ఏలుమలై, రామభద్ర, కరుణాకర్ సిద్దు , గోపి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నేతలతో శ్రీకాళహస్తి నేతలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ కార్పొరేషన్ చైర్మన్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివ శంకర్‌ని మర్యాద పూర్వకంగా మంగళగి రిలో ఆయన నివాసంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా, చంద్రబాబు కోటా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పెద్ద ఎత్తున నిరుద్యోగులుగా ఉన్న యువతకి ఎం ఎస్ ఎం ఈ ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపనకు అవకాశాలు కల్పన గురించి చర్చించడం జరిగింది.

## నేడు అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉదయం 8.30 నిమిషాలకు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరుగుతుంది అని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరు హాజరై తమ దేశభక్తిని చాటుకోవాల్సిందిగా కోరారు. ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థులు, అంబేద్కర్ వారసులు, బహుజన్ నాయకులు కులాలకు, పార్టీలకు, అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## ఎస్‌విఆర్‌జిజి ఆసుపత్రి డెవలప్ మెంట్ మెంబర్‌గా షేక్ కాజ మొహిద్దిన్



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఎస్‌విఆర్ ఆర్‌జిజి, (రోయా) ప్రభుత్వ ఆసుపత్రి తిరుపతి, డెవలప్మెంట్ మెంబర్‌గా షేక్ కాజా మొహిద్దిన్ ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా రుయా ఆసుపత్రి డెవలప్మెంట్ కొరకు పనిచేస్తానని, అదేవిధంగా తనకు పదవి ఇచ్చిన నాయకులందరికీ కాజ కృతజ్ఞతలు తెలియజేశారు. రూయా సూపర్డెంట్ రవి ప్రభు ఈ సందర్భంగా కాజాకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇసుక డంప్ సీజ్



**నగరి, మేజర్‌న్యూస్:** మండలంలోని ముడిపల్లికి వెళ్లే దారిలో గల హౌసింగ్ కాలనీ వద్ద గల గవర్నమెంట్ స్థలంలో కుశస్థలి నది నుండి దొంగతనంగా ఇసుకను తరలించి అక్కడ డంపు చేసి, ఇక్కడి నుండి దొంగతనంగా తమిళనాడుకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన ఇసుక డంపును సీజ్ చేయడం జరిగింది. స్థానిక వీఆర్వో గారు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేయడం జరిగినది. దీనిలో ఎవరెవరైతే ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారో వారందరినీ పూర్తిగా దర్యాప్తు చేసి అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు అంతేకాకుండా ఈ విధంగా అక్రమంగా ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలించే వారిపై కచ్చితంగా కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు.

## చెత్తను చెత్తబుట్టలోనే వేయాలి : కెవి

**– చెత్త బుట్టలు పంపిణి చేసిన కెవి నాయుడు**



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** చెత్తను చెత్తబుట్టలోనే వేయాల సూళ్లూరుపేట నియోజకవర్గ రైతు విభాగ ఉపాధ్యక్షులు కెవి నాయుడు అన్నారు. మండలంలోని రావులపాడు పంచాయతి నందు తడి చెత్త పొడి చెత్త బుట్టలను పంచాయతీ ప్రజలకు చెత్తబుట్టలను పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చెత్తను చెత్తబుట్టలో వేయడం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. చెత్త బుట్టలను ఉపయోగించడం వల్ల దోమలు బెడద తగ్గి జ్వరాలు భారిన పడకుండా ఉంటారని తెలియచేసారు. పంచాయతీ ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితం గడపాలి అంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పంచాయతీ పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు రోగాన భారిన పడకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంజి పెంచలమ్మ పంచాయతీ కార్యదర్శి సుజాత సచివాలయం సిబ్బంది పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ఉచిత వైద్యం: డా. రష్మిత



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలలోని చామంతిపురం గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ రష్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రశ్మిత మాట్లాడుతూ ,ప్రతి పేదవాడు సంపూర్ణ ఆరోగ్యమే ఉండటమే చంద్రబాబు నాయుడు ఆశయమని డాక్టర్ తెలిపారు. ప్రతిఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రష్మిత తెలిపారు .సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే ప్రభుత్వ ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర రష్మిత, శశికళ, రాధా, 104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య**

**ఓటు హక్కు పొందిన వారు వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్**

**గ్రామీణ ప్రాంత ఓటర్ల వలె పట్టణ ప్రాంత ఓటర్లు కూడా తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి : విసి ఎస్వీఎంవి**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు కావాలని, 17 సం.లు నిండిన ప్రాస్పెక్టివ్ వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కును ఎన్నికలలో ప్రతి ఓటర్ తప్పక వినియోగించుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీమతి మౌర్య , జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్, విసి సంయుక్తంగా పేర్కొన్నారు. శనివారం ఉదయం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 పురస్కరించుకుని స్థానిక తిరుపతి ఆర్డీఓ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత, సీనియర్ సిటిజన్స్, ప్రజలు తదితరులతో కలిసి ర్యాలీని జెండా ఊపి నగర పాలక సంస్థ కమిషనర్ మరియు జెసి ప్రారంభించగా, ర్యాలీ శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని సిల్వర్ జూబ్లీ ఆడిటోరియం వరకు కొనసాగింది. అనంతరం ఆడిటోరియం నందు జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 కార్యక్రమాన్ని ఆహుతులు శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఉమా గారితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఓటర్ల ప్రతిజ్ఞతో ప్రారంభించారు. మున్సిపల్‌కార్పొరేషన్ కమిషనర్ మాట్లాడుతూ 145కోట్లు మంది జనాభా 2024 నాటికి ఉన్నారని, 99.1కోట్ల మంది ఓటు హక్కు కలిగి ఉన్నా రనీ, ఇంకనూ చాలా మంది ఓటరుగా నమోదు కావాల్సి ఉందని, ఓటర్లు తమ హక్కును చాలా మంది వియోగిం చుకోవడం లేదని, తప్పక వినియోగించుకోవాలన్నారు. గత సంవత్సరం థీమ్ కొనసాగింపుగా "నథింగ్ లైక్ ఓటింగ్... ఐ ఓటు ఫర్ ష్యూర్" అనే నినాదం ఈ సంవత్సరం కొనసాగుతుందన్నారు. ఓటు వేయడం ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకొని మన భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని అన్నారు. దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలన్న లక్ష్యంతో కేంద్ర ఎన్నికల సంఘం కూడా 18, 19 సంవత్సరాల యువతకు ఓటు హక్కు కొరకు ప్రోత్సహిస్తుందన్నారు. 18సంవత్సరాలు నిండిన యువత ఫారం 6 ద్వారా ఓటర్‌గా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరణకు వచ్చే సిబ్బందికి అందించడం ద్వారా పరిసరాల పరిశుభ్రత మెరుగవడమే కాకుండా చెత్త నుండి ఆదాయం కూడా వస్తుందని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు తమ తల్లి దండ్రులకు తెలిపి అందరూ స్వచ్ఛ తిరుపతికి సహకరించాలని వారు కోరారు. జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యానికి ముందు 10శాతం మందికి మాత్రమే తమ నాయకులను ఎన్నిక చేసుకునే అవకాశం ఉండేదని, స్వాతంత్ర్య అనంతరం 1950లో భారత ఎన్నికల సంఘం ఏర్పాటు అయిందని, 2011 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జనవరి 25నజాతీయ ఓటర్ దినోత్సవం క్రమం తప్పకుండా జరుపుకుంటున్నామని తెలిపారు. 18 సంవత్స రాలపై బడిన అందరూ ఓటు హక్కు పొంది వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల అన్నింటి కంటే ముఖ్యమైనది ఓటు హక్కని, కులం మతం, వర్గం, ధనిక పేద వర్గాల తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ 18 సం. నిండిన వారికి ఓటు హక్కు కల్పించి తమ నాయకుడిని ఎన్నుకునే అవకాశం కల్పించడం జరిగిందనీ తెలిపారు. ఓటరుగా నమోదు అయిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని మంచి నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. విసి మాట్లాడుతూ యువ ఓటర్లను, 17, 18,19 సం.ల యువతీ యువకులకు ఓటరుగా నమోదు అయ్యేందుకు వారికి అవగాహన కల్పించడం ఈ కార్యక్ర మ ఉద్దేశ్యమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో





ఓటరుగా వారు నమోదు, ఓటు హక్కు వినియోగం ఎక్కువగా ఉంటుందని, పట్టణ యువత, ఓటర్ల ఓటింగ్ శాతం తక్కువ ఉందని, పట్టణ ప్రాంతాల వారు కూడా అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. డిఆర్‌ఓ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం భారత ఎన్నికల సంఘం ఏర్పడిన తర్వాత 2011 నుండి జాతీయ ఓటర్ దినం జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం చీఫ్ ఎలక్షన్ కమిషన్, న్యూ ఢిల్లీ వారి డాక్యుమెంటరీ వీడియోను అందరూ తిలకించారు. సీనియర్ సిటిజన్స్‌ను శాలువా, పూల మాలలతో సముచితంగా ప్రముఖులు సత్కరించారు. అలాగే ఈఆర్‌ఓలకు, ఏఈఆర్‌ఓలకు, బి యల్‌ఓలకు ప్రశంసా పత్రాలను, 18 సంవత్సరాలు నిండి ఓటర్‌గా నమోదైన యువతకు కొందరికి ఓటర్ గుర్తింపు పత్రాలను పంపిణీ చేశారు. అలాగే పాఠశాల, కళాశాలల నుండి వక్తృత్వ, క్విజ్, వ్యాస రచన, డిబేట్ లలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రం, మోమెంటోలను అందచేశారు. మున్సిపల్ కార్పొరేషన్ నందు ఉద్యోగి సురేష్ ఓటు హక్కు వినియోగంపై ప్రదర్శించిన వందేమాతరం పాటకు చేసిన డ్యాన్స్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. డాక్టర్ విజయ్ కుమార్ ఎస్వీ యూనివర్సిటీ విశ్రాంత ఉద్యోగి మ్యాజిక్ షో అందరినీ ఆకట్టుకుంది.

# తిరుమల చిరు వ్యాపారిపై హత్యాయత్నం?

**టీటీడీ తిరుమల పద్మావతి గెస్ట్ హౌస్‌లో అసిస్టెంట్ షరాబు, వైసీపీ యువజన నేతల హత్యాయత్నం**

**హెూటల్ వ్యాపార అభివృద్ధికి రూ.30లక్షలు తీసుకొని ఎగ్గొట్టే ప్రయత్నం**

**అడిగినందుకు చిరు వ్యాపారిని అంతం చేడానికి హంతకులకు సుఫారీ ఇచ్చిన వైనం**

**రుయా చికిత్స పొందుతున్న బాదితుడు**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో చిరువ్యాపారం చేసుకుని జీవిస్తున్న బోయన బాబుపై 24వ తేదీ రాత్రి తిరుపతి సత్యనారాయణపురం సమీపంలో హత్యాయత్నం జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఇనుపరాడ్లు మారణాయుధాలతో ఆయనపై దాడి చేశారు. బోయన బాబు తిరుపతి సత్యనారాయణపురం లోని అన్నమయ్య నగర్‌లో నివాసం ఉంటున్నాడు. శుక్రవారం తంబువానుగుంట లోని సిపిఆర్ అపార్ట్మెంట్ సమీపంలో తన స్నేహితులతో మాట్లాడి తన ద్విచక్రవాహనం వెస్పాపై ఇంటికి వస్తుండగా అన్నమయ్య నగర్ సమీపంలో రాత్రి 9:50 నుంచి 10:10 గంటల మధ్య గుర్తు తెలియని వ్యక్తులు ఇనుపరాడ్డుతో బోయిన బాబు తలపై కొట్టారు. అతనిపై మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ సమయంలో తనపై జరుగుతున్న దాడిని అడ్డుకోవడానికి బోయన బాబు కుడి చేతిని అడ్డంపెట్టగా వారు కొట్టిన దెబ్బలకు చేతి వేళ్ళు విరిగిపోయాయి. అతని కేకలు వేయడంతో నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. దీనికి కారణం తిరుమలలోని టీటీడీ పద్మావతి అతిథి గృహంలో అసిస్టెంట్ షరాబుగా పనిచేస్తున్న కొనిశెట్టి రాము అలాగే అతని సోదరుడు తిరుమలలో రాయలసారంగి తిరుపతిలోని గ్రీన్ మెడోరియం హెూటల్ నిర్వాహకుడు, తిరుమల వైసీపీ యువజన నేత కొనిశెట్టి ప్రవీణ్ కారణమని తెలుస్తోంది. వీరు తమ హెూటల్ వ్యాపార అభివృద్ధికి బోయన బాబు మధ్యవర్తిత్వంలో అతని స్నేహితుని వద్ద ఏడాది క్రితం రూ.30లక్షలు అప్పు తీసుకున్నారు. ఇప్పటివరకు తీసుకున్న డబ్బు ఇవ్వక పోవడంతో 2024 డిసెంబర్ 13వ తేదీ బోయన బాబు వారికి ఫోన్ చేసి తీసుకున్న 30 లక్షల రూపాయలు ఇవ్వాలని అడిగాడు. ఆ సమయంలో కొనిశెట్టి రాము, బోయన బాబును కులం పేరుతో దూషిస్తూ డబ్బులు ఇచ్చేది లేదని ఎక్కువగా మాట్లాడితే అంతం చేస్తామని వార్నింగ్ ఇచ్చాడు. ఆ తరువాత తిరుపతి స్కావెంజర్స్ కాలనీకి చెందిన రౌడీషీటర్ బాలాజీ (బిల్లా)కు డబ్బులు ఇచ్చి బోయన బాబును అంతం చేయడానికి పథకం వేశారు. వీరు బోయన బాబు కదలికలపై నిఘా వుంచి రెక్కీ కూడా నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే 24వ తేదీ రాత్రి ద్విచక్ర వాహనంపై ఒంటరిగా వెళుతున్న బోయన బాబుపై దాడి చేసి హత్య చేయడానికి ప్రయత్నం చేశారు. ప్రస్తుతం బాధితుడు బోయన బాబు రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తలకు తీవ్ర గాయం కావడంతో అతని కంటి చూపు తగ్గి పోయింది. కుడి చెయ్యి కూడా విరగడంతో డాక్టర్లు వైద్యం అందిస్తున్నారు.





# జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ తిరుపతిలో పర్యవేక్షణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా.బాలకృష్ణ నాయక్ తిరుపతిలోని ప్రకాశం రోడ్డు 1వార్డులోని అంగన్వాడీ కేంద్రం, మునిసిపల్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్శనలో, ఆయన ఆర్‌బిఎస్‌కే కార్యక్రమాన్ని పరిశీలించి, పాఠశాలలో నిర్వహిస్తున్న శిశుఆరోగ్య స్క్రీనింగ్‌పై మానిటరింగ్ నిర్వహించారు. ఆయన, ప్రకాశం రోడ్-1 మెడికల్ అధికారులకు స్క్రీనింగ్ కార్యకలాపాలను మెరుగుపరచడంపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ప్రత్యేకంగా, (అంగన్వాడీ కార్యకర్తలు)పై (రోగాలు, మరణం, శారీరిక వికలాంగత, దివ్యాంగత) మీద పర్యవేక్షణ నిర్వహించాలని, తద్వారా తదుపరి స్థాయికి (మరింత చికిత్స) చేయాలనేది ఆయన ప్రధాన సూచన ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. పద్మావతి, మెడికల్ ఆఫీసర్ డా.క్రాంతి, మేనేజర్ డా.గుణశేఖర్, సుగుణ, లక్ష్మికల, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎస్పీ ప్రతిజ్ఞ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** భారత పౌరులను మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంతఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటు వంటి ఒత్తిళ్ల కు ప్రభావితం కాకుండా, ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము. అని ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జె.వెంకట్రావు పరిపాలన, కే.రవి మనోహరాచారి లా అండ్ ఆర్డర్, ఎస్‌బి డీఎస్పీ వి.గిరిధర, ఎస్బి సిబ్బంది, డీపీఓ సిబ్బంది, డీసీఆర్‌బి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ప్రతిజ్ఞ



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** భారత పౌరులను మేము ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్ల కు ప్రభావితం కాకుండా, ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము. అని ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జె.వెంకట్రావు పరిపాలన, కే.రవి మనోహరాచారి లా అండ్ ఆర్డర్, ఎస్..బి డి.ఎస్.పి. వి గిరిధర, ఎస్బి సిబ్బంది, డిపిఓ సిబ్బంది, డి.సి.ఆర్.బి సిబ్బంది పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటి నగరం (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయం శనివారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్వేటి నగరం చెందిన సత్యమ్మ, లలిత వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్, భక్తులు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అందించాలి : ఎమ్మెల్యే అమర్



**పెద్దపంజాణి మేజర్ న్యూస్:** విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపంజాణి మండలం లింగాపురం పంచాయతీలోని మదర్ థెరిసా పాఠశాల 4వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆయనకు అపూర్వ స్వాగతం పలికింది. అనంతరం జరిగిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని, విద్యతోపాటు టెక్నికల్ అంశాలలో మరియు క్రీడలలోనూ విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు బాగా చదివి మంచి పేరుని తీసుకురావాలని కోరారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ఆయన చేతులు మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బేరి వైశ్య సంఘం సర్వసభ్య సమావేశము

**పలమనేరు మేజర్‌న్యూస్ :** బేరి వైశ్య సర్వసభ్య సమావేశం శనివారం. సాయంత్రం 4, గంటలకు శ్రీ సీతారామాంజనేయస్వామి గుడి నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఇప్పటివరకు జరిగిన ఆర్థిక లావాదేవీలు పొదుపు చీటీల గురించి చర్చించుకోవడం జరిగింది. అనంతరం ప్రెసిడెంట్ బి.ఆర్.సి కుమార్, ట్రెజరర్ సోమశేఖర్, సెక్రటరీ జగన్నాథం మాట్లాడుతూ.... నిర్ణయలు తీసుకొని బేరి వైశ్యసంఘము తరపున మ్యారేజ్ బ్యూరో నిర్వహించుటకు. సూచనలు సలహాలు ఇవ్వటం జరిగిందన్నారు. బేరి వైశ్యులకు సంబంధించిన రుద్రభూమి,( స్మశానం) అన్యాక్రాంతం అగుట గురించి చర్చించుట జరిగిందన్నారు. ఇతర మతస్తులు సమాధుల నిర్మించుట. గుర్తింపు రాళ్లు నాటుట మొదలునవి వాటి గురించి,బేరి వైశ్యులు సభ్యులుఅందరూ మాట్లాడుకోవడం జరిగిందన్నారు. అందరూ కూడా పరస్పర సహకరించి సంఘము అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో బేరి వైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్వీయూకి రూ.40 లక్షల విలువగాల భూ విరాళం

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్:** ఎస్వీ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మాజీ విద్యార్థి, హైదరాబాద్ కు చెందిన జి ఆర్ పవర్ స్విచ్ గేర్ సంస్థ అధిపతి సి గోపాల్ రెడ్డి 40 లక్షల తో ఎస్వియు ఇంజనీరింగ్ విద్యార్థినుల కొరకు నిర్మిస్తున్న హాస్టల్ సముదాయం నందు వంటశాల, భోజనశాల ను నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని వర్సిటీ ఉప కులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు లు దాత గోపాల్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సుబ్బారావు, ఆచార్య కేయం భాను, హాస్టల్ వార్డెన్ ఆచార్య గౌరీ శంకర్ రెడ్డి, వర్సిటీ ఇంజనీర్ తాండవ కృష్ణ, ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్డీఏ కూటమి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయండి

**– కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపామోదర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద తాళిబజావో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తలప దామోదర్ రెడ్డి శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టరేట్ వద్ద తాళిబజావో నిరసన



కార్యక్రమాన్ని చేపట్టిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ముందు ఎన్డీఏ కూటమి చెప్పినటువంటి సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకపోవడమే కాక ప్రభుత్వం ఏర్పడి నెలలు గడిచిపోతున్న సూపర్ సిక్స్ ఊసే ఎత్తకుండా మొద్దు నిద్దుర నిద్రపోతున్నటువంటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని నిద్రలేపే ఉద్దేశంతో తిరుపతి జిల్లా కలెక్టరేట్ వద్ద తాళి బాజావో కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలను వెను వెంటనే అమలు పరచాలని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం నర్సింహులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త వెంకటాచలపతి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కళిందర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వరప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు భాస్కరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అర్జున గురుమూర్తి, పి సురేష్, బాబు, మహిళ నాయకురాలు ముషీనా బేగం, సుప్రజ, లీల శ్రీనివాస్, సాయి లక్ష్మి, జిల్లా లీగల్సేల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రెడ్డి, దేవదానం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళి, సునీల్ రెడ్డి, గురవయ్య, నాగేషు, మోతి, ఆంటోనీ, చందు, నాగరాజు, బద్రి, కుమార్, మహేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** భారత దేశంలో జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది కొంతకాలంగా, ఈ ఓటర్ల దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి అని నేను కొన్ని ఓటర్ల జాబితాను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా పూర్తిగా తప్పులు తడకగా ఉన్నది. ఒక కుటుంబ యజమానితో పాటు కుటుంబ సభ్యులు ఉండాల్సిన చోట లేదు ఒక్కొక్క పంచాయతీ అనుబంధ గ్రామాలలో నమోదై ఉన్నారు దీనిపై అధికారులను అడగగా ఇవన్నీ ఓటర్ల జాబితా ప్రారంభం నుండి ఉన్నాయి అని సమాధానం తప్ప సవరణకు ఏమి చేయాలో చెప్పలేని అధికారులు వారితోపాటు అవగాహన లేని ప్రజలు, ఒక



కుటుంబంలోనే ఒక్కొక్కరి ఓటు ఒక్కొక్క చోట ఉండడం వలన ఓటర్లు ఎలక్షన్స్ దగ్గర చూసి మా ఓటు లేదు మేము పూర్వము ఎలక్షన్స్ లో కూడా ఓటు వేశాము అని వాపోడం జరుగుతా ఉన్నది అవకాశం ఉంటే మరోసారి ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవడం జరుగుతుంది దీనివలన ఉండాల్సిన స్థాయి కంటే ఎక్కువ ఓటర్లు ఉండటం ఇటువంటి స్థాయి నుండి ఓట్ల జాబితా పరిశీలన సవరణ చేయవలెను ఒక ఇంట్లో ఉన్న హోటల్ అందరూ ఒకే చోట చేర్పించి ఆ ఆ పంచాయతీ అనుబంధం ఓటర్ల సక్రమంగా ఉండే విధంగా సవరించవలెను ఎందుకుగాను ఎమ్మార్వో ఎంపీడీవో ఇద్దరు తగు చర్యలు తీసుకొని ఓటర్ల గందరగోళానికి గురికాకుండా తగు చర్య తీసుకుని జాబితాను సవరించవలసిందిగా కోరడమైనది.

# ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం

**శాంతిపురం మేజర్‌న్యూస్ :** ఓటుహక్కును ఒక బాధ్యతగా వహించి ఓటర్లు నిర్భయంగా వినియోగించుకోవాలని తహాశీల్దారు జి.శివయ్య అన్నారు. అలాగే మండలంలోని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక మండల సచివాలయం నుండి మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వరకు వివిధ శాఖల అధికారులు,బి ఎల్ వోలు,వీఆర్వోలు,స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓటర్ల దినోత్సవం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యార్థుల చేత అవగాహన ర్యాలీలు నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కొలేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు,ఎంపీడీవో ఏ.పీ.ఆర్, కుమార్, ఎంఈఓ లు చంద్రశేఖర్ తీగల,వెంకటయ్య, సిఆర్పిలు, శంకర్ సుబ్బు మునేప్ప వీఆర్వోలు భానుమూర్తి,ఆశాలత,చంగల్ పద్మజ నవీన్ లోకేశ్వరి రాయులు,వివిధ శాఖల అధికారులు,మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు,నాగరాజు, రమేష్, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**పలమనేరు మేజర్‌న్యూస్ :** స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు శనివారం ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని తాసిల్దార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే టిసి రాజన్, ఆర్డీవో భవాని హాజరైనారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే టిసి రాజన్ మాట్లాడుతూ... నేటి సమాజంలో యువతీ యువకులు చెడు మార్గాలను ఎంచుకోకుండా మంచి మార్గాలలో పయనించాలన్నారు. అదేవిధంగా అమ్ముకోకు ఓటు తెచ్చుకోకు చెట్టు అనే నినాదం కూడా తెలిపారు. మన ఓటు తోనే మంచి రాజకీయ నాయకులను ఎన్నుకోవాలఅన్నారు. డబ్బు కోసం ఓటు అమ్ము కోకూడదన్నారు. బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లోని నాయకత్వ లక్షణాలను ఎంచుకోవాలన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులుగా తాతయ్య రిటైర్మెంట్ అయ్యాక కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. సమాజం కోసం నిరంతరం శ్రమించే నాయకుడని తెలిపారు. 85 సంవత్సరాలు పైబడిన వారిని పిలిపించి సెలవా కప్పి పూలమాలలు వేసి సన్మానించడం జరిగింది. అనంతరం యువతకు సర్టిఫికెట్లు క్యారీ బాక్సులను తాసిల్దార్ అన్బురాజన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అన్బురాజన్, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు తాతయ్య, పార్వతి, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఎంపీడీవో ఖాదర్బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి-ఉప తహసిల్దారు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని వెదురు కుప్పం ఉప తహసిల్దారు కోమల అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం ను పురస్కరించుకొని మండలంలోని పచ్చికాపలంలో ర్యాలీని నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు హక్కును పొందిన ప్రతి ఒక్కరూసజావుగా వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం పలువురికి బహుమతులను అందజేశారు. ఉప తహసిల్దారు కోమల సీనియర్ సిటిజనులను సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో పచ్చికాపలం విఆర్ఓ విజయభాస్కర్ రెడ్డి, పచ్చికాపలం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిద్దయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్ బాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**పలమనేరు మేజర్ న్యూస్ :** గంగవరం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శని వారం జూనియర్ సివిల్ న్యాయమూర్తి లిఖిత సుప్రీం కోర్ట్, హై కోర్ట్, జిల్లా కోర్టు ఆదేశాల మేరకు ఆమె మాట్లాడుతూ... జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బాల్యవివాహాలు, ఉమెన్ ట్రాఫి కింగ్, ఫండమెంటల్ రైట్స్ అండ్ డ్యూటీస్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి పిల్లలకు అవగా హనా కల్పించారు. అనంతరం పలమనేరు జూనియర్ సివిల్ న్యాయమూర్తి మాట్లాడుతూ... బాల్యావివాహాలు చట్ట రీత్యా నేరం అని తెలిపారు. అనంతరం వాసవి కల్యాణ మండపంలో ఉన్న గవర్నమెంట్ బాయ్స్ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గంగ వరం సర్కిల్ సీఐ ప్రసాద్, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్రీనివాసులు, స్కూల్ హెడ్ మాస్టర్ రూపదేవి,ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్ రాజేష్,కోర్ట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# వరల్డ్ ఎకనామిక్ ఫోరం అంటే తెలియని రోజా మాట్లాడడం హాస్యాస్పదం

## - మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



**శాంతిపురం మేజర్‌న్యూస్ :** గడిచిన ఐదేళ్లు దోచుకో వడం, దోచింది దాచుకోవడంపై పెట్టిన శ్రద్ధ ఏనాడు పారిశ్రామిక రంగంపై జగన్ రెడ్డి పెట్టలేదు. ఐటీని సమాధి చేశాడు. అసలు వరల్డ్ ఎకనామిక్ ఫోరం అంటే ఏంటో పూర్తిగా అవగాహన లేని రోజా లాంటి వ్యక్తులు నేడు పెట్టుబడులపై దుష్ప్రచారం చేస్తున్నారు అని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు.పెట్టుబడులు ఏవి అంటే ఇప్పుడే కోడి గుడ్డు పెట్టింది, గుడ్డు పొదగాలి, పెట్టవ్వాలంటూ గుడివాడ అమర్నాథ్ ఐదేళ్లు కథలు చెప్పాడు. రూ.13.5 లక్షల కోట్ల పెట్టు బడుల.. 127 పరిశ్రమలు.. 16.5 లక్షల ఉద్యోగాలు వచ్చేస్తున్నాయి, నేడు ప్రపంచమే మన రాష్ట్రం వైపు చూస్తుందని నాడు ప్రగల్భాలు పలికాడు. ఇప్పటివరకు ఆ కోడి పెట్టిన గుడ్డు ఎక్కడుందో తెలియదు. స్నానం చెయలేం, జలుబు చేస్తది, జ్వరం వస్తది, గడ్డ కట్టించే చలి ఉంటదంటూ కథలు చెప్పి దావోస్ పర్యటనకు వెళ్ళకుండా తాడేపల్లి ప్యాలెస్లో పజ్జీ ఆడుకున్న మీరా చంద్రబాబు గారి గురించి మాట్లాడేది? అని ఆయన ప్రశ్నించారు.మీలా రాష్ట్రాభివృద్ధి పై శ్రద్ధ లేని పాలన కాదు మాది. ఎముకులను కొరికే చలిని (-6డిగ్రీ) సైతం లెక్కచేయ కుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి సీఎం చంద్ర బాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ దావోస్ నడి వీధుల్లో తిరుగారు. ఐదేళ్ళలో మీరు ధ్వంసం చేసిన వ్యవస్థను సరిచేయడానికి చంద్రబాబు కాకుండా మరో వ్యక్తి ఉంటే ముప్పై ఏళ్లు అయినా సరిపోవు. అలాం టిది కేవలం ఏడు నెలల్లోనే ఏపీ బ్రాండ్ను పునరుద్ధరించడంలో చంద్రబాబు విజయం సాధించారు.జగన్ రెడ్డి హయాంలో నాలుగు సార్లు వరల్డ్ ఎకనామిక్ ఫోరం జరిగితే కేవలం ఒక్కసారి మాత్రమే జగన్ రెడ్డి దావోస్ వెళ్ళాడు. అంతకు ముందే చంద్రబాబుతో ఒప్పం దాలు కుదుర్చుకున్న సంస్థలతోనే మరలా దావోస్లో ఒప్పందాలు చేసు కున్నాడు. అసలు దావోస్ అని చెప్పి లండన్ ఎందుకు వెళ్లాడో వైసీపీ నేతలు ఇంతవరకు సమాధానం చెప్పలేకపోయారు.జగన్ రెడ్డిని చూసి బెంబేలెత్తి పోయిన పారిశ్రామికవేత్త లే సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ ఎక్కడికి వెళ్ళినా రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికు తున్నారు. ఎగ్జిక్యూటివ్ బోర్డులతో చర్చించి రాష్ట్రానికి వస్తామని సాను కూలంగా స్పందిస్తున్నారు.బిల్ గేట్స్ లాంటి దిగ్గజం చంద్రబాబును సాదరంగా ఆహ్వానించి.. ఎంతైనా పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వ డం చంద్రబాబు విజన్ 2047 విజయాన్ని సూచిస్తోంది. బిల్ గేట్స్ స్పెల్లింగ్ కూడా తెలియని రోజా రాణి చంద్రబాబు గారి విజన్ ను ప్రశ్నించడం హాస్యాస్పదం. దావోస్లో పర్యటించిన నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కలిసినంత మంది పారిశ్రామిక వేత్తలను జగన్ రెడ్డి జీవితంలో కలిసి ఉండరు. రోజా కైతే వాళ్ల పేర్లు కూడా పలకడం రాదు.కమిషన్ల కోసం కక్కృత్తిపడి దశాబ్దాల నుంచి ప్రభుత్వానికి ఆదాయ వనరులుగా నిలిచిన అమర్ రాజా బ్యాటరీస్, జ్యువారీ సిమెంట్స్ వంటి కంపెనీలను జగన్ రెడ్డి తరిమే శాడు. కేసుల నుంచి విముక్తి పొందేందుకు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టడానికి, విశాఖ ఉక్కును అమ్మేందుకు జగన్ రెడ్డి ప్రయత్నించాడు. చంద్రబాబు కృషితో రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు, స్టార్టప్ కంపెనీలను, లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి రాకుండా చేసింది జగన్ రెడ్డే.ఐదేళ్ల వైసీపీ హ యాంలో పరిశ్రమల శాఖ రూ.3,38,054 కోట్ల పెట్టుబడితో 99 ఎంవోయూ లపై (2,29,259 ఉపాధి) గత ప్రభుత్వం సంతకం చేసింది. అందులో కేవలం రూ.5,710 పెట్టుబడితో 18 కం పెనీలు గ్రౌండింగ్ అయ్యాయని వాటి ద్వారా 9,158 మంది మాత్రమే ఉపాధి లభించిందని ఆర్టీఐ ఇచ్చిన సమాచారంతో వైసీపీ భాగోతం బట్టబయలైంది. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడేందుకు విశాఖలో 3 సార్లు పెట్టుబడుల సదస్సును నిర్వహించి, దావోస్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో పర్యటించి అన్ని రంగాల్లో కలిపి రూ.11.77 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి ఏపీని బ్రాండ్ ఏపీగా తీర్చిద్దాం. 'బ్రాండ్ ఏపీ'గా ఉన్న మన రాష్ట్రాన్ని 'బిల్డప్ ఏపీ'గా జగన్ రెడ్డి మార్చాడు. తిరిగి సన్ రైజ్ ఏపీగా చంద్రబాబు మారుస్తుంటే వీధి మృగాలు మొరుగుతున్నాయి.ఇప్పటికే రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులుతో సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి. ఇప్పటికే అనేక కంపెనీలు తమ కార్యకలాపాలు మొదలుపెట్టేందు కు సిద్ధమవ్వడం తో పాటు 40 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించాయి.ఒక్క జూమ్ కాల్తోనే ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి 1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చిన ఘనత నారా లోకేష్ గారిది. జనవరి 8న విశాఖలో రూ.2 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోది శంకుస్థాపన చేసిన సన్నివేశాలు మీకు కనపడలేదా...! తినబోతా రుచి ఎందుకు అన్నట్లుగా దావోస్ పర్యటన ఫలితాలు, ప్రభావం మరికొద్ది రోజుల్లో కనిపించబోతున్నాయి. మొరిగే ప్రతీ నోరు, చూపించే ప్రతీ వేలు త్వరలో ముడుచుకోనున్నాయి.రెడ్ బుక్ అంటేనే వైసీపీకి వనుకుపుడుతుంది. గత అరాచక పాలనలో అరాచకాలు చేసి ప్రజలను హింసించిన వారిపై చర్యలు ఉంటున్నాయి. శాంతి భద్రతలపై మాట్లాడే హక్కు వైసీపీ నాయకులకు లేదు.అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ గా ఉన్న మన రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్ గా మార్చారు. తిరిగి గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ గా మా ప్రభుత్వం మార్చింది. ఇకనైనా పద్ధతి మార్చుకొని రాష్ట్రానికి ప్రజలకు ఉపయోగపడే మాటలు మాట్లాడాలని హితువు పలికారు.

# కూలీలకు ఉపాధి హామీ పని దినాలు పెంచాలి

### రామాపురంలో ఉపాధి పనులను తనిఖీ చేసిన ఎంపీడీఓ

**శాంతిపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కొలమడుగు గ్రామపంచాయతీ రామాపురం గ్రామం వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు తమకు వందరోజుల పనికి అదనంగా 50 రోజులు పని కల్పించాలని ఎంపీడీవోని డిమాండ్ చేశారు. రామపురం గ్రామం వద్ద పర్కులేషన్ పని వద్ద ఉపాధి హామీ కూలీలు తాము కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని కావున 50 రోజుల పని కల్పించాలని ఎంపీడీవోను కోరారు. దీనిపై ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ స్పందిస్తూ ప్రభుత్వానికి నివేదిస్తామని కూలీలకు హామీ ఇచ్చారు. అనంతరం రామాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంను తనిఖీ చేసి పిల్లలకు,గర్భవతులకు అందిస్తున్న పోషక మెమోను తనిఖీ చేశారు.అనంతరం రామపురం గ్రామ వద్ద జరుగుతున్న ఫీడర్ ఛానల్ పనిని , రైతు నరసింహులు దానిమ్మ తోటను, అమ్మవారిపేట వద్ద గల రైతు శ్రీనివాసులు పొలంలో నాటిన కొబ్బరి మొక్కలను, రైతు గణేష్ పొలంలో గల రోజా పూల మొక్కలను పరిశీలించారు. రైతులకు సకాలంలో పండ్లు-పూల తోటలకు నెలవారి చెల్లింపులు చేయాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు.



# మండల విద్యార్థికి జిల్లాస్థాయి చిత్రలేఖనంలో మొదటి బహుమతి

**పలమనేరు మేజర్‌న్యూస్ :** మండల విద్యార్థికి జిల్లా స్థాయి చిత్రలేఖనంలో మొదటి బహుమతి నేషనల్ ఓటర్స్ డే పురస్కరించుకొని శనివారం చిత్తూరు జిల్లా నాగయ్య కళాక్షేత్రంలో జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలు జరిగాయి. ఈ పోటీలలో పలమనేరు మండలానికి చెందిన దొడ్డిపల్లె ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న బి. చరణ్ తేజ్ 8వ తరగతి విద్యార్థికి మొదటి బహుమతి రావడం జరిగింది. మొదటి స్థాయిలో వచ్చిన చరణ్ తేజ్ విద్యార్థికి కలెక్టర్ విద్యాధరి నుండి షీల్డ్ తో పాటు ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలమనేరు మండల విద్యాశాఖ అధికారులు అయిన లీలారాణి, ఎంఈఓ 2 సి.బాలసుందరం, మొదటి బహుమతి పొందిన విద్యార్థి చరణ్ తేజను రావడానికి కారకులైన డ్రాయింగ్ టీచర్ వి.సుధాకర్ ను ప్రధానోపాధ్యాయులు కే ఎన్ నేతాజీని అభినందించడం జరిగిందన్నారు.



## సూర్య దినపత్రిక డైరీ ఆవిష్కరణ



**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** సూర్య దినపత్రిక డైరీ. క్యాలెండర్లను తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు. తొట్టంబేడు తాసిల్దార్ యూ మధుసూదన్ రావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య దినపత్రిక శ్రీకాళహస్తి నియోజక వర్గంలో వాస్తవాలు ప్రచురించి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తుందని తెలిపారు.

## గోవిందరాజస్వామి వారి ఆలయంలో అధ్యయనోత్సవాలు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో జనవరి 28 నుండి ఫిబ్రవరి 20వ తేదీ వరకు అధ్యయనోత్సవాలు జరుగనున్నాయి. ప్రతి ఏడాదీ ఆలయంలో అధ్యయనోత్సవాల సందర్భంగా దివ్యప్రబంధాన్ని పారాయణం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ప్రతిరోజూ రాత్రి 7.15 నుంచి 8.15 గంటల వరకు ఆలయంలోని కల్యాణమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామి వారిని, సేనాధిపతివారిని, ఆళ్వార్లను వేంచేపు చేస్తారు. వారి సమక్షంలో దివ్యప్రబంధాన్ని పారాయణం చేస్తారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 7న చిన్నశాత్తుమొర, ఫిబ్రవరి 13న ప్రణయ కలహోత్సవం, ఫిబ్రవరి 17న పెద్దశాత్తుమొర నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలను ఫిబ్రవరి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

## ఫిబ్రవరి 4న రథసప్తమి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 4వ తేదీన రథసప్తమి పర్వదినం వైభవంగా జరుగనుంది. స్వామివారు దేవేరులతో కలిసి ఏడు వాహనాలపై ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. తెల్లవారు జామున 3 నుండి 5 గంటల వరకు శ్రీచక్రత్తాళ్వార్‌ను ఊరేగింపుగా శ్రీ కపిలేశ్వరస్వామి వారి ఆలయంలోని ఆళ్వారు తీర్థానికి వేంచేపు చేసి చక్రస్నానం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 5.30 నుండి 7.30 గంటల వరకు సూర్యప్రభ వాహనంతో శ్రీగోవిందరాజస్వామి వారి వాహన సేవలు ప్రారంభమవుతాయి. ఉదయం 8 నుండి 9 గంటల వరకు హంస వాహనం, ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు హనుమంత వాహనంపై స్వామివారు ఊరేగనున్నారు. ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పెద్దశేష వాహనం, మధ్యాహ్నం 1 నుండి 2.30 గంటల వరకు ముత్యపు పందిరి వాహనం, మధ్యాహ్నం 3 నుండి 4.30 గంటల వరకు సర్వభూపాల వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామివారు ఊరేగుతూ భక్తులను అనుగ్రహించనున్నారు. రాత్రి 7 నుండి రాత్రి 8.30 గంటల వరకు గరుడ వాహనాన్ని అధిష్టించి శ్రీవారు దర్శనమిస్తారు. రథసప్తమి వేడుకలను అర్ధ బ్రహ్మోత్సవమని, ఒక రోజు బ్రహ్మోత్సవమని కూడా భక్తులు అంటారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకలలో డాక్టర్ అంబేద్కర్ ఫోటో పెట్టాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జనవరి 26 వతేదీ జరిగే 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో తప్పనిసరిగా పెట్టాలని, అంబేద్కర్ బహు జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ సూచించారు. ఈ విషయంపై జిల్లా యంత్రాంగం అందరికీ ఆదేశాలు జారీచేయాలని స్టార్ కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి రచించిన డాక్టర్ అంబేద్కర్‌కి మనమిచ్చే గౌరవం ఇదేనన్నారు. అందరికీ స్టార్ కృష్ణ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## అభాగ్యులకు అండ

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఏ దిక్కు లేని వారికి దైవమే దిక్కు అంటారు. కానీ తిరుపతి నగరంలో అభాగ్యులకు అనాధలకు తను ఉన్నానంటూ వారికి చేదోడుగా నిలుస్తున్నారు స్థానికంగా ఉంటున్న జగన్నాథం. ఈయన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులుగా ఉంటూనే వివిధ వ్యాపారాలు చేస్తుంటారు. తన సంపాదనలో అధిక శాతం దానధర్మాల కోసం వినియోగిస్తుంటారు. ప్రతిరోజూ వివిధ ప్రాంతాలలో పశుపక్షాదాలకు ఆహారం అందించడంతోపాటు అనాధలకు అభాగ్యులకు సాయం అందిస్తుంటారు. ప్రతి శనివారం నగరంలో సంచరించే కుష్టు వ్యాధిగ్రస్తులకు, యాచకులకు, గంగిరెద్దుల వాళ్ళకి ఆహారాన్ని అందించి కొంత నగదును కూడా ఇస్తారు. ఈ కార్యక్రమం తప్పకుండా ప్రతి శనివారం తిరుపతిలోని మున్సిపల్ పార్క్ వద్ద జరుగుతుంది. అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అన్న సూత్రాన్ని ఆచరించడమే తనకు తెలుసునని జగన్నాథం ఎప్పుడూ అంటూ ఉంటారు. ఈ కార్యక్రమంలో జగన్నాథం కుటుంబ సభ్యులు యోగ, చంద్రమౌళి గురూజీ, సౌమిని పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశి తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్పీ

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుమలకు వస్తున్న భక్తులను దృష్టిలో పెట్టుకుని ఇకపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్యూ లైన్‌లో ఏర్పాట్లు ఎలా ఉన్నయని అధికారులను అడిగి తెలుసుకుని క్యూ లైన్‌పై పలు సూచనలు చేశారు. తిరుపతికి, తిరుమలకు, వస్తున్న భక్తులను అంచనా వేస్తూ... ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు అంతే కాకుండా భక్తుల ద్విచక్ర వాహనాలు, కార్లు లకు సంబంధించిన పార్కింగ్ ఏర్పాటు చేసే విధానాన్ని పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఎంతో భక్తి,శ్రద్ధలతో వస్తున్న భక్తులపట్ల సిబ్బంది అమర్యాదుగా ప్రవర్తించవద్దని ఆదేశాలు ఇచ్చారు భక్తులు పట్ల సిబ్బంది ప్రవర్తన పోలీసుల పట్ల గౌరవం పెంచే విధంగా ఉండాలన్న ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో కే రవి మనోహర ఆచారి అదనపు ఎస్పీ లా అండ్ ఆర్డర్, శ్రీ రామకృష్ణ ఆచారి ట్రాఫిక్ డిఎస్పి మరియు శ్రీలత మేడం మహిళా పీస్ లు పాల్గొన్నారు.





## వికలాంగులు, వృద్ధుల సౌకర్యార్థం వీల్ చైర్లు విరాళం

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** వికలాంగులు, వృద్ధుల సౌకర్యార్థం వీల్ చైర్లు విరాళం.తిరుపతి రైల్వే స్టేషన్ మెయిన్ గేటు వద్ద శనివారం ఉదయం స్వర్ణ ఆసుపత్రి అధినేత డాక్టర్ హరిబాబు మూడు వీల్ చైర్లను శ్రీ బాలాజీ రైల్వే లైసెన్స్ డ్ కూలీ పోర్టర్స్ సంఘ్ గౌరవ అధ్యక్షుడు కుప్పాల గిరిధర్ కుమార్ సమక్షంలో రైల్వే కూలీ పోర్టర్లకు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు కుప్పాల గిరిధర్ కుమార్ , డాక్టర్ హరిబాబులు మాట్లాడుతూ ప్రతినిత్యం తిరుపతికి వేలాది మంది భక్తులు, యాత్రికులు వస్తుంటారు వారిలో వికలాంగులు,వృద్ధులకు సౌకర్యార్థం వీల్ చైర్ ద్వారా రైలు వద్దకు సునాయాసంగా వెళ్ళే అవకాశం ఉంటుందన్నారు.అందించడం జరిగిందన్నారు.రైల్వే పోర్టర్లు, కూలీలు ఇక్కడికి వచ్చే ప్రయాణీకుల్లో వృద్ధులు, వికలాంగులు,నడవలేని వారికి అందుబాటులో ఉండి వీల్ చైర్ ద్వారా రైలు వద్దకు తీసుకెళ్ళాలని సూచించారు.అదేవిధంగా వీల్ చైర్లు కావాల్సిన వారికి రైల్వే పోర్టర్,కూలీ సంఘంలోని వారి ఫోన్ నెంబర్లను బోర్డు పై రాసి అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ రైల్వే లైసెన్స్ డ్ కూలీ పోర్టర్స్ సంఘ్ అధ్యక్షుడు షణ్ముగ రెడ్డి,కార్యదర్శి ఓబుల్ రెడ్డి, ఆంజనేయులు, కుమార్, గోవింద రాజులు తదితరులు పాల్గొన్నారు.



## హథిరాంజీ మఠం కూల్చి వేతను అడ్డుకుంటాం : కూటమి నేతలు హెచ్చరిక



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రసిద్దిగాంచిన తిరుపతి పుణ్యక్షేత్రంలో మణిహారంగా గాంధీ రోడ్డులో ఉన్న హథి రాంజీ మఠం ను కూల్చివేయకుండా ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి అడ్డుకుంటామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, రాష్ట్ర పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన డైరెక్టర్ ఊకా విజయ్ కుమార్, 25వ డివిజన్ కార్పొరేటర్ నరసింహులు హెచ్చరించారు. శనివారం తిరుపతి నగర 25 వ డివిజన్ కార్పొరేటర్ నరసింహ ఆధ్వర్యంలో గాంధీ రోడ్డు లోని హథిరాంజీ మఠం దుకాణదారులు, లీజుదారుల తో కలిసి కూటమి నేతలు, కార్పొరేటర్లు మఠాన్ని పరిశీలించారు. మాట్లాడుతూ 300మంది దుకాణదారులు గాంధీ రోడ్డులో హథిరాంజీ మఠం దుకాణాలను లీజుకు తీసుకుని నెల నెల అద్దె చెల్లిస్తూ వివిధ వ్యాపారాలను చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. అయితే కొంతమంది స్వార్థ ప్రయోజనాలు కోసం పురాతనమైన మఠాన్ని కూల్చివేయాలని ఫోటోలు చేయడం దారుణమన్నారు. మఠం భవనాలను కూల్చి వేయడం ద్వారా కోట్ల రూపాయల విలువైన కలప దర్వాజాలు కొట్టేయాలన్న కుట్ర ఉందన్నారు. టీటీడీ ఏర్పడకు ముందు స్వామి హథిరామ్ బావాజీ స్వామివారి నిర్వహణ బాధ్యతలు చేపట్టేవారని తెలిపారు. స్వయానా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి బావాజీ తో పాచికలు ఆడిన విషయాన్ని గుర్తించుకోవాలని హెచ్చరించారు. తిరుపతి సంస్కృతికి దర్పణంగా నిలుస్తున్న మఠం భవనాన్ని కూల్చడాన్ని స్థానికులుగా తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని హెచ్చరించారు. గతంలో ఎస్ వి హై స్కూల్ పాఠశాల ఆవరణంలో ఉన్న తరగతులను మరోచోటికి తరలించి నేడు తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయంగా వాడుకోవడం లేదా? అని ప్రశ్నించారు. మరో వందేళ్లయిన తిరుపతి గాంధీ రోడ్డు లోని హాథి రాంజీమఠం భవనాలను మరమ్మత్తులు చేసి సాంస్కృతిక కట్టడంగా అలాగే ఉంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నగర వాతావరణాన్ని గత వైసిపి ప్రభుత్వంలో చెరిపి వేశారని విమర్శించారు. ఇకపై అధికారులు మఠాన్ని పరిరక్షించి భవనాలను భావితరాలకు అందించాలని కోరారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి భవనాలను, మఠాన్ని,వ్యాపారులను, కాపాడుకుంటామని తెలిపారు. అవసరమైతే వ్యాపారులే చందాలు వేసుకొని మఠంభవనాన్ని ఆధునికరించు కుంటామని తెలిపారు. హథిరాంజీ మఠం వ్యాపారాలను బెదిరిచ్చే దోరణంతో కొంతమంది వ్యవహరిస్తున్నారని హెచ్చరించారు. మఠం వ్యాపారుల జోలికొస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, కార్పొరేటర్లు పొన్నాల చంద్ర,నరేంద్ర, కూటమి నేతలు పాఠకం వెంకటేష్, ఆముదాల తులసీరామ్, లీజు దారులు కుమార్, శీను, ఆలీ, కోదండ, దుర్గ, చిన్ని, సాదిక్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.